www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

ఆదివారం 23 మార్చి 2025

సంపుటి :06   సంచిక : 293 ,   పేజీలు : 12   వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH

## మెట్రోరైల్ సమయం పొడిగింపు

- ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం




2 లో..

## గ్రామీణ రోడ్ల అభివృద్ధిపై మంత్రి సీతక్క తో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భేటీ



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క చాంబర్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అధికారులతో 2 లో..



# దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి

**చెన్నై లో నిర్వహించిన ఫెయిర్ డిలిమిటేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తాం**




*లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు విభేదాలను పక్కనపెట్టి తమ వాటా దక్కించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తామని, అదే తరహాలో మిగతా రాష్ట్రాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన ఫెయిర్ డెలిమిటేషన్(న్యాయమైన పునర్విభజన) జాయింట్ యాక్షన్ కమిటీ తొలి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.*

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22:** దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించే పునర్విభజనపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.పునర్విభజన అంశంలో సమావేశంలో అనేక కీలక అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి దీనిపై ఐక్య కార్యాచరణ కోసం త్వరలో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు. దక్షిణ భారతదేశ పౌరుల గళాన్ని బలంగా, ఐక్యంగా మొత్తం భారత దేశానికి వినిపిద్దామని పిలుపునిచ్చారు.

"నియోజకవర్గాల పునర్విభజనపై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు,1971లో జనాభా నియంత్రణ పాటించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేశాయి. ఉత్తరాది పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.కేంద్ర ఖజానాకు పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ, తిరిగి తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే తిరిగి 29 పైసలే వెనక్కి వస్తుంది. ఉత్తర ప్రదేశ్‌కు 2.73 రూపాయలు వెనక్కి వెళుతున్నాయి. బీహార్ రూపాయి చెల్లిస్తే 6.06 రూపాయలు వెనక్కి వెళుతున్నాయి. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41 2 లో..

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**హైదరాబాద్,మార్చి22 వెలుతురు:** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, 2 లో..

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్



**చెన్నై,మార్చి22( వెలుతురు):** జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని 2 లో..

# అది దొంగల ముఠా సమావేశం...

- స్టాలిన్ సర్కార్ రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది
- లిక్కర్ దొంగలు చంబల్ లోయ ముఠా లెక్క ఒక్కటయ్యారు
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలే... అన్యాయం జరిగిందని ఎట్లా అంటారు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే...అందుకే రెండు పార్టీలు కలిశాయి
- 6 గ్యారంటీలపై దారి మళ్లించడానికి కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్
- అవినీతి స్కాంల నుండి బయటపడేందుకే బీఆర్ఎస్ కాంగ్రెస్ తో కలిసిపోయింది
- ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం తథ్యం
- రాజకీయాలు మాని... రైతులను ఆదుకోండి
- అకాలవర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది
- తక్షణమే పంట నష్టంపై అంచనా వేసి నివేదిక ఇవ్వండి
- రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 'హాట్' కామెంట్స్
- కరీంనగర్ లోని చామన్ పల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటల పరిశీలన



**కరీంనగర్ వెలుతురు వెలుతురు మార్చి 22:** డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే. స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ 2 లో..

# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

2 లో..



## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

- తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు




**న్యూఢిల్లీ,మార్చి22 వెలుతురు:** మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన 2 లో..

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

- వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి
- కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి,మార్చి22 వెలుతురు:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది సర్కార్.. ఇప్పటికే పాలకమండళ్ల



నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్థాయి నివేదిక వెళ్లగా.. తెలుగుదేశంతో 2 లో..

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

- కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి
- ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు
- వాననీటిని ఒడిసిపడితే రాయలసీమ..ఇక రతనాల సీమే
- పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్



**కర్నూలు,మార్చి22( వెలుతురు):** దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన 2 లో..

# దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి

పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో మధ్య ప్రదేశ్ రూపాయి పన్ను రూపంలో కేంద్రానికి ఇస్తే వెనక్కి రూ.1.73 పైసలు వెళుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోంది. చివరకు జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకు 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయి.మనది ఒకే దేశం. మనం దానిని గౌరవిస్తాం. కానీ ఈ నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించం. ఎందుకంటే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలను కుదించడమే. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ ద్వారా శిక్షిస్తోంది. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా అడ్డుకోవలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు,

ముఖ్యంగా..

1). సీట్లు పెంచొద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరా గాంధీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆ రకంగానే పునర్విభజన చేపట్టారు. లేదంటే రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతలు ఏర్పడేవి. 2001లో ప్రధానమంత్రి వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను కూడా ఇదే రకంగా చేపట్టారు. లోక్‌సభ సీట్లను అదే సంఖ్యలో ఉంచుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదే విధంగా చేయగలరా?

2). జనాభా దామాషా ప్రాతిపదికను పునర్విభజన దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్దతిలో పునర్విభజనను చేపడితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ గళం కోల్పోతాయి. దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాదిలో ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించిబడుతుంది.జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చలాయిస్తాయని అందరూ అంగీకరిస్తున్నారు. ఏ పరిస్థితుల్లోనూ ఈప్రతిపాదననుఅంగీకరించకూడదు.

3) ప్రొరేటా విధానాన్నీ అంగీకరించలేం. ప్రొరేటా విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలగజేస్తుంది. ప్రొరేటా ప్రక్రియ కూడా రాజకీయ అంతరాలను పెంచుతుంది. ప్రొరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుంది. ఒక్క సీటు కూడా కేంద్రంలో ప్రభుత్వాలను నిర్ధేశించగలదు. దేశంలో ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన అనుభవంలో ఉంది.

ఆమోదయోగ్య ప్రతిపాదనలు

మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎటువంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని చేయాలి. రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా పునర్విభజన చేపట్టాలి.

రాష్ట్రాల్లోని నగరాలు, గ్రామాల్లోని జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలి. తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి. ప్రతి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. లోక్ సభ స్థానాల పెంపును మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలి.

జనాభా నియంత్రణలో ప్రగతి సాధించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలి.

జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టొద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి దేశంలోని ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశం ఇవ్వాలి.

మంచి ప్రగతి సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లలో మంచి వాటా ఇవ్వడం ద్వారా ఇతర రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, సుపరిపాలనపై దృష్టి సారించేలా చేయాలి.

ప్రధాన డిమాండ్లు

543 సీట్లు ఉన్న లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130. ఇది మొత్తం సీట్లలో 24 శాతం.

పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం సీట్లు ఇవ్వాలి.

దేశవ్యాప్తంగా 50 శాతం సీట్లను పెంచాలనుకుంటే అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో 33 శాతం అంటే దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్లు 272 గా ఉండాలి. ఈ సీట్లను దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ఇప్పుడున్న ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. దేశంలో మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం పంచవచ్చు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది." అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం గా వివరించారు.

# అది దొంగల ముఠా సమావేశం...

ప్రభుత్వంతో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం"అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.

శనివారం రోజున కరీంనర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని



ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు.

డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. "నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ నాయకత్వం, మోదీగారు నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని"అని పేర్కొన్నారు. తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు. కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీళ్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు- రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్ధం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు- ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది.

రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు- చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు- తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను.. అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను..

త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడించారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను.. నా ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు ఇస్తా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కొణిదెల గ్రామంలో అమలు చేస్తా.. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తా.. టెంట్ వేసి అక్కడే రెండు మూడు రోజులు ఉంటాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు.

వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు- ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం అని పవన్ అన్నారు.

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

పాటు- బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం.. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు.. దేవాలయ కమిటీ- చైర్మన్ తో పాటు- సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది..మరోవైపు.. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.. ఇప్పటికే మార్కెట్ కమిటీ-ల నియామకాలకు సంబంధించిన పక్రియ మొదలు అయ్యింది.. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట.. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ- చైర్మన్లతో పాటు- డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు.. ఈ దఫాలు పదవులు దక్కనున్నాయి..

## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

(మొదటి పేజీ తరువాయి..)

## మెట్రోరైల్ సమయం పొడిగింపు

హైదరాబాద్,మార్చి22( వెలుతురు):

హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

## మంత్రి సీతక్క తో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భేటీ

కలిసి చర్చించారు, ఈ సందర్భంగా గ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో గ్రామీణ రహదారులను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దీనిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నామని దానికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా రెడీ అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క తెలిపారు,రోడ్ల వెడల్పు కు సంబంధించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వండని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నీ కోరిన మంత్రి సీతక్క సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి , ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు,

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

## తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

గజ్వేల్,మార్చి22( వెలుతురు:

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# వడగండ్ల వాన బీభత్సం పై మంత్రి పొన్నం విచారం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తో చర్చించిన మంత్రి ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో , మార్చి 22:**
శుక్ర వారం రాత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోకురిసినభారీవర్షాలు ,వడగండ్ల వాన పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తంచేశారు,శనివారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రాత్రి కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో పలు చోట్ల ధాన్యం తడిసిపోయిందని ,వడగండ్ల వాన వల్ల మామిడి , వరి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసి దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని కోరారు.పంట దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

**ట్రాలీ ఆటో ప్రమాదం పై మంత్రి పొన్నం విచారం:**

పెద్దపల్లి ట్రాలీ ఆటో ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ
మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తంచేశారు, పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి బస్ స్టాప్ వద్ద ట్రాలీ ఆటో బోల్తా పడిన సంఘటన పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన పై జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. గాయపడిన వారిని కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండడంతో అక్కడి వైద్యులతో మంత్రి మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులనుమంత్రిఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పోరాటం చేస్తాం

- ఎంపీ ,ఆర్ కృష్ణయ్య



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22:**
తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాజ్య సభ సభ్యుడు ఆర్, కృష్ణయ్య కోరారు,తెలంగాణ రాష్ట్ర బీసీ బిల్లుకు అఖిలపక్ష మద్దతు కోసం.భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాలని ఆర్. కృష్ణయ్య అఖిల పక్ష సమావేశంలో విజ్ఞప్తి చేశారు, "42 శాతం బీసీ రిజర్వేషన్" అమలు చేసే బాధ్యత మీది, ఉద్యమించే బాధ్యత మాది అని స్పష్టం చేశారు,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందేలా భవిష్యత్ కార్యాచరణ కోసం శనివారం నాడు కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మరియు బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాజీవ్ యువ వికాస పథకం

- ఉప ముఖ్యమంత్రి భట్టి

● మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి అధికారుల తో సమీక్ష సమావేశం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22:**
యువత జీవితాల్లో మార్పు తీసుకురావడానికి రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చాం.. ఈ పథకం విజయవంతం చేయడానికి అధికారులు అంకితభావంతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలి.. రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్యనే లేదు.. జూన్ 2 నుంచి స్వయం ఉపాధి పథకాల మంజూరి పత్రాలు అందజేస్తాం.. రాజీవ్ యువ వికాస పథకం అమలుపై ఉన్నతాధికారులతో సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.యువత జీవితాల్లో మార్పు తీసుకురావడానికి రాజీవ్ యువ వికాస పథకం ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, రాష్ట్రంలో ఈ పథకం విజయవంతం చేయడానికి అధికారులు అంకితభావంతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు,రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్యనే లేదన్నారు,జూన్ 2 నుంచి స్వయం ఉపాధి పథకాల మంజూరీ పత్రాలు అందజేస్తామనీ భట్టి తెలిపారు, రాజీవ్ యువ వికాస పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి శనివారం నాడు సమీక్ష సమావేశంను నిర్వహించారు , ఈ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలల్లో రాజీవ్ యువ వికాస పథకం ముఖ్యమైన పథకంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు,

# రాష్ట్ర బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి

## యం.వి.రమణ రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ

**హైదరాబాద్ వెలుతురు మార్చి 22:**
తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులు చేస్తు జీవనం సాగిస్తున్నారు. రాష్ట్రంలో వృత్తులు మరియు కులాల ప్రాతిపదికన 20 సహకార సంస్థలుకల్లుగీత, రజక, నాయి బ్రాహ్మణ,వడ్డెర, మేదర ,విశ్వబ్రాహ్మణ ,కుమ్మరి, ఉప్పర కృష్ణబలిజ ,వాల్మీకి బోయ ,బట్రాజ ,పెరిక ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు,పద్మశాలి ,మేర ,గంగపుత్ర, లింగాయత్ మరియు ఈ బీసీ సహకార సంస్థలు ఉన్నాయి.రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్ల లోకల్లుగీత సహకార సంస్థ కు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్ల చొప్పున కేవలం 1018 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్ కు 400 కోట్లు మాత్రమే కేటాయించారు. నామ మాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నది. వృత్తిదారుల ఉపాధి మెరుగుపరుచుటకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. 2024-25 సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్ లో 25 వేల కోట్ల కేటాయించి వృత్తి దారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఉత్పత్తి



వృత్తులు చేసేవారు నేత, గీత, మత్స్య, గొర్రెలు మేకలు పెంపకం,ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, అల్లికలు, దూదేకుట, రాల్లు కొట్టడం, కుండలు, టైలరింగ్, సేవా వృత్తులు చేసేవారు రజక, క్షౌర, సాంస్కృతిక వృత్తులు చేసేవారు ఒగ్గు కథ, మందహెచ్చులు, దుబ్బుల కొలుపు, వాయిద్య కళాకారులు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితరులు నేటికి గననీయమైన సంఖ్యలో ఉన్నారు. వృత్తుల్లోకి బడా పెట్టుబడి దారులు ప్రవేశించడంతో వ్యాపారంగా మారి వృత్తిదారులు వారి కింద జీతాలు తీసుకొని పనిచేసే కార్మికులుగా మారిపోతున్నారు. చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారు. లిక్కర్ శీతల పానీయాల దాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నది. రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు యాంత్రీకరణ వల్ల ఆదాయం కోల్పోతున్నారు. పెత్తందారుల చేత కులవివక్ష, అవమానాలు, సాంఘిక బహిష్కరణలకు, దాడులు, దౌర్జన్యాలకు, హత్యలకు గురవుతున్నారు, మత్స్య సంపద రియల్ ఎస్టేట్, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వలన చెరువులు, కుంటలు, జలవనరులు కబ్జాలు కాలుష్యానికి గురవుతున్నాయి, గొర్రెలు, మేకలు పెంపకం వృత్తిలోకి పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారు. వైద్యం, మేత సరిపడా ప్రభుత్వం అందించలేక పోతుంది. వడ్డెర, వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర, బట్రాజులు, బోయ, పూసల, టైలర్ వీరితో పాటు బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు వృత్తిలో బ్రతకలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు .ప్రభుత్వం వృత్తి చేసేవారి ఉపాది భద్రతకు, సామాజిక రక్షణకు, చిత్తశుద్ధితో పనిచేయాలి. సంక్షేమానికి బడ్జెట్ లో తగిన నిదులు కేటాయించాలి.

# సృజనకు సరికొత్త రూపం

## ప్రపంచ వినోద రంగ ముఖచిత్రాన్ని మార్చనున్న వేవ్స్ 2025




**హైదరాబాద్ వెలుతురు మార్చి 22:**
అసలైన కథలు, వినూత్నమైన వినోదాల కోసం పరితపిస్తోన్న ఈనాటి పరిస్థితుల్లో ప్రపంచ మీడియా రంగ రూపురేఖలను మార్చేందుకు భారత్ సిద్ధమైంది. ప్రపంచ దృశ్య, శ్రవణ, వినోద సదస్సు (వేవ్స్) మీడియా, వినోద రంగానికి సంబంధించిన ఓ అసాధారణ కార్యక్రమం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృష్టికర్తలు (క్రియేటర్స్), విధాన రూపకర్తలు, ప్రేక్షకులు కంటెంట్‌లో నిమగ్నమయ్యే తీరులో మార్పు తెస్తూ సరికొత్త నిర్వచనాన్ని అందిస్తుంది. 2025 మే 1 నుంచి 4 వరకు ముంబయిలో వేవ్స్ కార్యక్రమం ప్రారంభం కానున్నది. సృష్టికర్తల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో ఇదే గొప్పది. వినోదానికి సంబంధించిన వాతావరణాన్ని సృష్టించటంలో– ప్రపంచ వినోద రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నది.

దశాబ్దాలుగా... భారత్ తన సినిమాలు, సంగీతం, డిజిటల్ కంటెంట్‌తో ప్రపంచాన్ని ఆకర్షించే కథలకు పుట్టినిల్లుగా ఉంది. సృతనాత్మకత విషయంలో గొప్ప ప్రతిభ ఉన్నప్పటికీ ప్రపంచ వినోద పరిశ్రమ గతిని నిర్దేశించే స్థాయికి చేరుకోలేదు. ఈ పరిస్థితిని మార్చేందుకు 'వేవ్స్' కార్యక్రమం ప్రయత్నిస్తుంది. వేవ్స్ అంటే కేవలం భారతీయ సృజనాత్మకతను ప్రదర్శించటం వరకే పరిమితం కాలేదు. మీడియా, వినోదం, సాంకేతికతలకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా జరిగే ఆలోచనలకు సరికొత్త రూపాన్ని ఇవ్వనున్నది. ఆర్థిక విధానానికి కేంద్రం దావోస్ అయితే, సినిమాకి ఆలయం వంటిది కేన్స్. నవోన్మేషన, సృజన, పరస్పర సహకారం ద్వారా వినోద రంగాన్ని 'కళా నైపుణ్యాల సంగమం'గా మార్చడం వేవ్స్ లక్ష్యం.

వేవ్స్ అనేది కేవలం ఏదో భారీగా నిర్వహిస్తున్న కార్యక్రమం అనుకుంటే పొరపాటు. సృష్టికర్తలు, వ్యాపారులు, పెట్టుబడిదారులకు అవకాశాలను సృష్టించే వాస్తవ కార్యక్రమం. పురాతన ఇతిహాసాలు, జానపదాల నుంచి కృత్రిమ మేధ ఆధారిత కంటెంట్, డిజిటల్ రూపంలోని అద్భుతమైన కథనాల వరకు కథల విషయంలో దేశ వారసత్వానికి భారత్ పెవిలియన్ ఒక వేదికగా ఉంటుంది. దీని ద్వారా మన కథలు కాలాతీతమైనవని, మన కథనం అత్యాధునికమైనదని ప్రపంచానికి భారత్ చాటిచెప్తుంది. అదే సమయంలో ఏడాది పొడవునా అందుబాటులో ఉండే ప్రపంచ స్థాయి కంటెంట్ మార్కెట్ ప్లేస్ అయిన వేవ్స్ బజార్ కంటెంట్ విషయంలో కొనుగోలు, అమ్మకం, సరఫరా విధానాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉంది. సంప్రదాయ తీరులో పండగలప్పుడు మాత్రమే కొనుగోలు నమూనాను మార్చి ప్రపంచ స్థాయి లావాదేవీలు సంవత్సరం మొత్తం స్థిరంగా ఉండేలా ఈ డిజిటల్-ఫస్ట్ ప్లాట్‌ఫామ్ చూసుకుంటుంది. తద్వారా దేశవిదేశాల్లోని కంటెంట్ సృష్టికర్తలకు ఎల్లప్పుడూ తమ సృజనాత్మకతను డబ్బుల రూపంలోకి మార్చుకునే (మానిటైజేషన్) వ్యవస్థ అందుబాటులో ఉండేలా చేస్తుంది.

ఇటీవల విజయం సాధించిన "డ్యూన్: రెండో భాగం" ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో 2025 ఆస్కార్‌ను గెలుచుకుంది. దీనికి వీఎఫ్ఎక్స్ ను అందించింది మన కళాకారులే. ప్రపంచ స్థాయి వేదికలపై సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు, పెంపొందించేందుకు వేవ్స్ పెట్టుకున్న లక్ష్యానికి ఇది నిదర్శనం. పరిశ్రమ భావిస్తున్నదానికంటే వేవ్స్‌ను నిజంగా భిన్నంగా చేసేది– దానికి ఉన్న స్థూల దార్శనికత. ఇది ఒక్కసారి జరిగే కార్యక్రమం కాదు. వినోద రంగంలో సృజతాత్మకతకు ప్రపంచ స్థాయి ప్రధాన కేంద్రంగా భారత్‌ను నిలబెట్టే దీర్ఘకాలిక వ్యూహంతో కూడుకున్నది. ప్రపంచ మీడియా, వినోద రంగ పరిశ్రమ 2030 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని చేరుకునే దిశగా ప్రయాణిస్తోంది. భారత్ ఔట్‌సోర్సింగ్ కేంద్రంగా కాకుండా.. వినోద రంగంలో నిర్మాణం, విధానాలు, పెట్టుబడుల విషయంలో ప్రపంచ నాయకత్వం విషయంలో తన స్థానాన్ని బలపరుచుకుంటోంది. కంటెంట్ సృష్టించటం, ఆర్థిక వనరులు, విధానపరమైన చర్చలు, కొత్తగా ఆవిర్భవిస్తోన్న సాంకేతికతలను ఏకీకృతం చేస్తున్నందున ఈ సదస్సు– రేపటి వినోద రంగానికి పునాదిగా నిలుస్తుంది.

# ఆర్టీసీ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**శాసన సభలో రవాణా శాఖ ఆర్టీసీ పై జరిగిన చర్చలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఆర్టీసీ ఉద్యోగులు,డ్రైవర్లు, కండక్టర్లకు శ్రమ అభినందనీయం**

**హరీష్ రావు చెప్పినట్టు శని వారం జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం మాది కాదు అది ఏపీఎస్ఆర్టీసీ ది**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22:**
కారుణ్య నియామకాలు 2022 లో తీసుకున్న నిర్ణయం,అప్పుడు వారు కార్మిక లీడర్ గా ఉండేది.. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు మేం అన్యాయం చేసినట్టు మాట్లాడుతున్నారు.. ఆర్టీసీ యాజమాన్యం అధికారులతో ఆర్టీసీ కతం హెగ్గై అన్నారు.. 55 రోజులు సమ్మె చేస్తే 40 మంది చనిపోయిన పట్టించుకోలేదు ఆర్టీసీ నీ గాలికి వదిలి రిటైర్డు ఈడి నీ ఎండి గా నియమించి కార్మికులకు సంబంధించి నిర్వీర్యం చేశారు.. 2023 ఎన్నికల సందర్భంలో 50 వేల ఆర్టీసీ కుటుంబాలు మాకు వ్యతిరేకంగా ఉన్నారని అదర బదర షెడ్యూల్ ముందు ఆర్టీసీ విలీనం అంశాన్ని ప్రకటించారు.. హరీష్ రావు ఆర్టీసీ యూనియన్ లీడర్ గా ఉన్నారు వారు మాట్లాడితే విడ్డూరంగా ఉంది,వారే ఆర్టీసీ కార్మిక సంఘాలకు సమాధి చేశారు.. ప్రయాణికుల సంక్షేమం సౌకర్యం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం...సంస్థ పరివేక్షణ సంస్థ అభివృద్ధి బస్సుల కొనుగోలు నూతన నియామకాలు చేస్తున్నాం.. ఆర్టీసీ ఉద్యోగులు అసహనం ఉండద్దని 2013 కి సంబంధించిన 280 కోట్లు బాండ్స్ పెమెంట్ చేశాం.. ప్రతి పైసా ఆర్టీసీ కార్మికునికి చేరింది.. 2017 పీఆర్సీ క్లియర్ చేశాం..2021 పీఆర్సీ గురించి మాట్లాడుతున్నారు వారు పెట్టిన బకాయిలు మేము చెల్లించాం..ఆర్టీసీ ఉద్యోగులు 15 గంటలు డ్యూటీ చేస్తే డబుల్ డ్యూటీ గా పరిగణించి నెక్ట్ డే హాలీ డే గా పరిగణిస్తున్నాం.. డబుల్ డ్యూటీ కౌంట్ చేసి సాలరీ ఇస్తున్నాం శ్రమ దోపిడీకి అవకాశం లేదు.. వారి బడ్జెట్ లో1500 ,2000 కోట్లు బడ్జెట్ ప్రకటించి 30 శాతం కూడా ఇవ్వలేదు.. గత సంవత్సరం 4 వేల కోట్లు ప్రకటిస్తే 3400 కోట్లు రిలీజ్ చేశాం..ఆర్టీసీ లో రికార్డులు ఉన్నాయి ఆర్టీసీ కార్మికులు బస్సుల ప్రక్రియ విషయంలో అన్ని రకాల పర్యవేక్షణ జరుగుతుంది,97 డిపోలు, 341 బస్సు స్టేషన్ లు ఉన్నాయి,40 లక్షల మంది నిత్యం ఆర్టీసీ లో ప్రయాణం చేస్తూ ఉద్యోగాలు చేస్తున్నారు..మహా లక్ష్మి పథకాన్ని హేళన చేసే విధంగా అనేక విడియో లు చేశారు . హాస్పిటల్ కి వెళ్ళాలన్న ,గుడికి వెళ్ళాలన్న ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీ బస్సులు వాడుతున్నారు,మరిన్ని బస్సులు కావాలని మహిళా సంఘాలతో బస్సులు కొనే విధంగా 600 బస్సులు మహిళా సంఘాల ద్వారా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది ,మహిళా దినోత్సవం




రోజు ఇదిప్రారంభించుకున్నంసీసీఎస్ ,పిఎఫ్ బకాయిలు వాడుకున్నారు,ఆర్టీసీ లాభాల దిశలో పోతుంది..నష్టాల నుండి బయటపడి మహా లక్ష్మి కార్యక్రమం ద్వారా ముందుకు పోతుంది..ఆర్టీసీ స్వయంగా ఎదగడానికి కృషి చేస్తుంది.. సబ్సిడీ పై డబ్బులు రావాల్సిన అవసరం ఉన్న .. అవి రాకున్నా ముందుకు పోతుంది,ఆర్టీసీ నూతన నియామకాలు , కారుణ్య నియామకాలు చేపట్టాం..ఆర్టీసీ డిపో లో ఎలక్ట్రిక్ బస్సులకు చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రైవేట్ అంటున్నారు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన డిపో లు ప్రైవేట్ అంటున్నారు..ఆర్టీసీ విషయంలో ఎవరు అప్రజాస్వామికంగా వ్యవహరించారు..కార్మిక సంఘాలు ఎవరి సమయంలో ఎత్తివేయబడ్డై ఆర్టీసీ లో విలీనం పై ఎవరు కాలయాపన చేశారు.గవర్నర్ ఇంటికి ఆర్టీసీ కార్మికులను ఎవరు ఎగదోశారు ఆర్టీసీ సమ్మెలో ఎండీ లేరు

కార్మిక సంఘాల నాయకడిగా హరీష్ రావు రిటైర్డు ఎండి బంధువు అప్పుడు ఎండి లేరు,10 ఏళ్లలో ఒక్క కొత్త బస్సు లేదు..ఒక్క కొత్త ఉద్యోగం లేదు,మేము రెండు కొత్తగా ములుగు ,పెద్దపల్లి జిల్లాకు కొత్త డిపో లు ఇచ్చాం,గత 10 సంవత్సరాలుగా వివిధ కారణాలతో తొల్గించిన వారి సత్ప్రవర్తన కలిగిన వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి త్రిసభ్య కమిటీ వేశాం,కొత్త బస్ స్టాండ్ లు ,బస్సు డిపో లు వస్తున్నాయి,శాసన సభ్యులు బస్సులుకావాలనిఅడుగుతున్నారు..అది పరిపాలన దక్షత,హైదరాబాద్ లో 60 లక్షల జనాభా కి అనుగుణంగా 6 వేల బస్సులు ఉండాలన్నారు..ఈవి బస్సులు తెస్తున్నాం..ఈవీ పాలసి దేశంలోనే మొదటిసారి 100 శాతం ఎలాంటి పన్నులు లేకుండా రాయితి తెచ్చాం..ప్రభుత్వం మీద 140 కోట్ల భారం పడింది,అయినా కాలుష్యాన్ని తగ్గించడానికి పన్నుల రాయితి తెచ్చాంముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులు ఆర్టీసీ ప్రగతికి సహకరిస్తున్నారు ఇది ఒక్కరి నిర్ణయం కాదు,కొత్తగా 96 మంది AMVI ల నియామకాలు పూర్తి చేసుకొని శిక్షణ ఇస్తున్నాందచేకింగ్ పాయింట్స్ పెట్టి కఠిన నిర్ణయం తీసుకుంటున్న5-6 సార్లు డ్రైవింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తున్నాం,భవిష్యత్ లో వారి పెరు మీద వాహనం రిజిస్ట్రేషన్ కాకుండా కఠిన చట్టాలు తెస్తున్నాం.. ఢిల్లి లో ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ చూశాం.తెలంగాణాలో త్వరలోనే 37 కేంద్రాల్లో ఆటోమేటిక్ లైసెన్స్ టెస్టింగ్ లు ఏర్పాటు చేస్తున్నాం,AI ద్వారా వెహికిల్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నాం,15 సంవత్సరాల వాహనాలు నడపద్దు అని స్క్రాప్ పాలసీ తెచ్చాం,మూడు స్క్రాప్ సంస్థలను అనుమతి ఇచ్చాం.. పోలీస్ , ఎక్సైజ్ ,రవాణా శాఖ లో తదితర డిపార్ట్మెంట్ ద్వారా పట్టుకున్న వాహనాలు స్క్రాపింగ్ పంపించాం.. లేదంటే గ్రీన్ టాక్స్ వసూలు చేస్తున్నాం..రవాణా రోడ్డు భద్రతా విషయంలో మాసోత్సవాలు చేశాం,స్వయంగా గవర్నర్ ద్వారా ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ప్రారంభించాం,పిల్లలకు అవగాహన కల్పించడం కోసం 33 జిల్లాల్లో పార్కులు ఏర్పాటు చేశాం..శాసన సభ్యులు పాల్గొన్నారు,ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక కార్యక్రమాలు చేపట్టింది,కొత్తగా వాహన సారథి తీసుకొస్తున్నాం 28 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి వచ్చే నెలలో వాహన సారథి లో తెలంగాణ జాయిన్ అవుతుంది ఆర్టీసీ విలీనం కి సంబంధించి ప్రభుత్వం జీవో ఇస్తూ ఒక కమిటీ ఏర్పాటు చేసింది,కమిటీ మరోసారి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ చెబుతుంది ,ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు కావాలని సమావేశం ఏర్పాటు చేశాం..ఆటోలకు ఉపయోగపడే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఒక యాప్ తీసుకొస్తుంది.. హైదరాబాదులో ఆటో లైసెన్సీ లేదు.. ఈవీ,cng,కొత్త పాలసీలో భాగంగా కొత్త లైసెన్సింగ్ విధానం ఇస్తాం.. కార్మికుల సంక్షేమానికి ఇబ్బందులు లేకుండా తర్నక హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ గా మార్చాం..అన్ని రవాణా పరమైన అంశాల్లో కాంపిటీటివ్ గా ముందుకు పోతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సుదీర్ఘంగా సభలో వివరించారు,

## సంపాదకీయం..

# ఇంధన విధానంపై సమీక్షించాలి !

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యామ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

- దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి

**న్యూఢిల్లీ,మార్చి22( వెలుతురు):**

మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను





దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

- వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22( వెలుతురు):**

వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే



అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# జవాబుదారీతనం లేని ఎయిండియా

- విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం




**ముంబై,మార్చి22( వెలుతురు):**

ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.


# దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

- ప్రధాని మోడీకి మాజీ సింఎం జగన్ లేఖ

**అమరావతి,మార్చి22( వెలుతురు):**

డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.. గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది.. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటు-లో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటు-న్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.





( ఆధ్యాత్మిక చింతన )

# మంచినే ఆలోచించాలి .. ఆచరించాలి!

**తిరుమల,మార్చి22( వెలుతురు):**

మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కుపడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం- భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి!

# మాటలు నీటి మూటలు

- వర్షం పడితే ప్రయాణికుల దుస్థితి, అధికారుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనం
- శంకర్పల్లి ఫతేపూర్ బ్రిడ్జి వద్ద ప్రయాణికులకు తీవ్ర అవస్థలు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





**శంకర్ పల్లి వెలుతురు మార్చి 22**
శంకర్ పల్లి మండలంలోని పత్తేపూర్ బ్రిడ్జి ప్రజలకు శాపంగా మారింది. రాత్రి కురిసిన వర్షాలకు బ్రిడ్జి కింద భారీగా నీరు చేరింది. మోకాళ్ల లోతు వరకూ నీళ్లు నిలిచి, వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. ప్రతిసారి ఇదే పరిస్థితి, కానీ పరిష్కారం మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, నీటి పారుదల మార్గం లేకుండానే రోడ్డు వేసిన అధికారుల నిర్లక్ష్యపు తీరుతో సమస్య మరింత తీవ్రతరమైంది. వర్షం పడిన ప్రతిసారి ఇదే దుస్థితి ఎదురవుతుంటే, పాలకులు మాత్రం మౌనం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గతంలో ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల కష్టాలను తీరుస్తానని మాటలు చెప్పిన వారు, వర్షం వచ్చిన ప్రతిసారి మౌనంగా ఉండిపోతున్నారు. హామీలకంటే పనులు ముఖ్యమని, నీటి మూటలుగా మారిన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు ఆరాంగర్ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సమావేశం: కేఎల్ ఆర్



**వెలుతురు, రంగారెడ్డిజిల్లా, మార్చి 22:**
ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంను గ్రాండ్ ఫంక్షన్ హాల్, ఆరాంగర్ లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా కీచన్నగారి లక్ష్మా రెడ్డి తెలిపారు,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశానికి (23న) టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహా జిల్లా ప్రజాప్రతినిధులు, కంటెస్టేడ్ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్ సహా కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల ప్రతినిధులు హాజరుకానున్నారనీ కేఎల్ ఆర్ తెలిపారు,ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ వివిధ విభాగాధిపతులు, బాధ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

## యువత నెట్వర్కింగ్ అవకాశా లను సద్వినియోగం చేసుకోవాలి

- ఏఐ డేట నిపుణులు దావల్ పటేల్




**వెలుతురు, హైదరాబాద్ మార్చి 22 :**
యువత నెట్వర్కింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఎఐడేటా ఫెస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో అవగాహన సదస్సును ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ ఐ డేట నిపుణులు దావల్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. ఎఐడేటా ఫెస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సు లు యువతకు ఎంతో ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. కోడ్బేసిక్స్ 800 మందికి పైగా యు వతతో పాటు ఎఐ, డేటా నిపుణు లు, పరిశ్రమ ప్రముఖుల పాల్గొని మాట్లాడుతూ.. ఏఐ డేటా సైన్స్, అ నలిటిక్స్లో పురోగతులను పరిశో ధించడానికి మంచి ప్లాట్ఫారమ్గా వర్క్షాప్లు దోహదపడతాయ న్నారు. సంక్లిష్ట విషయాలను సా పేక్ష, వాస్తవ ప్రపంచాన్ని సరళీకృ తం చేయడానికి వీలుంటుందన్నా రు. పరిశ్రమ నిపుణులతో నేరుగా కనెక్ట్ కావడానికి ప్రత్యేక అవకాశా లను అందిస్తాయని వివరించారు. యువతకు అవగాహన కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. డేటా అనలిటిక్స్ తో పా టు వివిధ రంగా లపై దాని పెరుగు తున్న ప్రభావాన్ని వివరించారు. ఏ ఐ డేటా ఫెస్ట్ లో పాల్గొన్న యువ తకు నెట్వర్క్ నైపుణ్యాలను తెలి యజేశారు. నైపుణ్యాన్ని మెరుగు పరచడానికి రూ పొందించిన ప్రాజెక్టును వివరించారు. ఈ కార్యక్రమం లో పలువురు పారిశ్రామిక నైపుణ్య నిపుణులు తదితరులు పాల్గొన్నా రు.

## శంషాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 22:**
పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతిపరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరువివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతులఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యావిద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షాకేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్ప్రాక్టీస్కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు,

# వీఎచ్ పి నేత శశిధర్ కు భద్రత కల్పించాలి

- ఆయన పై పలు మార్ల దాడికి ప్రయత్నం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు
- వనస్థలి పురం పోలీసులకు ఫిర్యాదు చేసిన శశిధర్
- స్పందించిన పోలీసులు- దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 22: తెలంగాణ రాష్ట్ర విశ్వ హిందు పరిషత్ ప్రముఖ నేత , భాగ్య నగర్ వినాయక కమిటీ అధ్యక్షుడు రావినూతల శశిధర్ ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి దాడికి యత్నించారు, దీంతో ఆయన శనివారం నాడు వనస్థలి పురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు తనకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు లేఖ ను అందజేశారు,ఇటివలి కాలంగా తన ఇంటి వద్ద రెకీ నిర్వహించడాలు, పలు మర్ల గుర్తు తెలియని వ్యక్తులు తనను బెదిరిస్తున్నారని ఆయన పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు, దీంతో వనస్థలి పురం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు,అలాగే శశిధర్ పై పలుమార్ల వివిధ రకాలుగా జరిగిన దాడుల వివరాలను గూర్చి పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు, అలాగే తాజాగా అతని ఇంట్లోకి చొరబడిన వ్యక్తుల పై ఆరా తీస్తున్నారని తెలుస్తోంది, అయితే శశిధర్ కు పోలీసులు భద్రత కల్పించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు,

# నదిని తలపిస్తున్న ఫత్తేపూర్ బ్రిడ్జి

- కొద్దిపాటి వర్షానికే నీరు మొత్తం రోడ్డుపైన జామ్.
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు.
- నరకం చూస్తున్నామంటున్న ద్విచక్ర వాహనదారులు.
- అధికారులు స్పందించి రహదారి పైన నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలి.
- వాహనదారుల డిమాండ్.



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 22**
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ బ్రిడ్జి కింద రహదారి మొత్తం నదిని తలపిస్తుంది అంటూ వాహన దారులు, స్థానికులు మండిపడుతున్నారు. కొద్దిపాటి వర్షానికి మీరు మొత్తం రోడ్డుపైన నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాలు.. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ఫతేపూర్ ప్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డు మొత్తం గుంతలు పడటంతో, కొద్దిపాటి వర్షానికే నీరు మొత్తం ఎటు వెళ్లలేక బ్రిడ్జి కిందనే నిల్వ ఉండడంతో, ఎక్కడ గుంతలో రాళ్లు ఉన్నాయో తెలియక వాహనదారులు వాహనాలను తోలాలంటే జంకుతున్నారు. ఇప్పుడే ఈ విధంగా ఉంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పైన నీరు నిల్వ తగు చర్యలు చేపట్టి, వాహన దారులకు, స్థానికులకు విముక్తి కలిగించాలని అధికారులను వేడుకుంటున్నారు.

## హైద్రాబాద్ ఓల్డ్ అల్వాల్ లోని కిడ్జీ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

- మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ గౌడ్ కు పట్టా సర్టిఫికేట్ అందజేసిన కిడ్జి స్కూల్ యాజమాన్యం
- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు పి.కైలాష్ నాథ్ గౌడ్ - అఖిల

**వెలుతురు ఓల్డ్ అల్వాల్, హైద్రాబాద్ మార్చి, 22:**
హైద్రాబాద్ ఓల్డ్ అల్వాల్ లోని కిడ్జీ స్కూల్ లో ఆ పాఠశాల యాజమాన్యం ఘనంగా ఎంగ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. యు.కే.జీ పూర్తి చేసి వందకు వంద శాతం మార్కులు సాధించి మొదటి ర్యాంక్ సాధించిన మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ గౌడ్ కు కిడ్జి స్కూల్ యాజమాన్యం శనివారం ఉదయం ఆ పాఠశాలలో



Convacation Graduation Celebrations by Riyansh

ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పట్టా సర్టిఫికేట్ అందజేసిన ఘనంగా సన్మానించి సత్కరించారు. యూకేజి కి చెందిన మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ స్కూల్ టాపర్ గా నిలిచి వందకు వందశాతం మార్కులు సాధించి తమ పేరు ప్రఖ్యాతులు పెంచిన మాష్టర్ రియాన్ష్ నాథ్ గౌడ్ ను తాతయ్య పి.ప్రతాప్ గౌడ్, పాటి శ్రీమతి పి.విజయలక్ష్మి లు అభినందించి, దీవించారు. అలాగే తల్లిదండ్రులు పి.కైలాష్ నాథ్ గౌడ్ - అఖిల లు కలిసి తమ కుమారుడు మాష్టర్ రియాన్ష్ నాథ్ గౌడ్ ను హృదాయలకు హత్తుకొని ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యారు. అలాగే అమ్మమ్మ సి.అర్.సరస్వతి తాతయ్య లయన్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్ మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళించును అనే విధంగా మాష్టర్ రియాన్ష్ నాథ్ తన చిన్న నాటి నుండే బుడిబుడి నడకల బుజ్జి బాబులా చిట్టి చిట్టి చిలక పలుకులు పలుకుతూ నర్సరీ, ఎల్.కేజీ, యుకేజీ లోనే మాటలు చూడతరమా అన్నట్లు చిచ్చర పిడుగు లా ముద్దు ముద్దు మాటలతో అలరించే రియాన్ష్నాథ్ మాటలే కాకుండా చేతల రూపంలో నేడు క్లాస్ ఫస్ట్ రావడం వెనుక తల్లి దండ్రుల కృషి ఘనసీయమని కొనియాడారు. గ్రాడ్యుయేషన్ వేడుకలు కిడ్జు స్కూల్ విద్యాసంస్థలో మాష్టర్ రియాన్ష్ తమ యుకేజీ చదువులను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా లాంఛనమైన అంతకోత్సవ వేడుక నిర్వహించి పట్టా సర్టిఫికెట్ ను అందజేయడం ప్రోత్సాహకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుక "స్నాతకోత్సవం" లో సన్మానించడం గొప్ప గుర్తింపుగా చీర కాలం జ్ఞాపకం ఉంటుందని అన్నారు. గ్రాడ్యుయేషన్ వేడుక విద్యార్థి మాష్టర్ రియాన్ష్ జీవితంలో ఒక ముఖ్యమైన సంఘటన, ఇది అకడమిక్ కెరీర్ ను సూచిస్తుంది అని అన్నారు. గ్రాడ్యుయేషన్ వేడుకను జరుపుకోవడం ద్వారా రియాన్ష్ నాథ్ కృషిని, అంకితభావానిని గుర్తించి, వారి భవిష్యత్తు లో నిరంతరం సాధన చేసి ప్రతి సంవత్సరం అందుకోవాలని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ రియాన్ష్నాథ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మాష్టర్ రియాన్ష్ అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి మాష్టర్ రియాన్ష్నాథ్ ను కిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు అభినందించారు. రియాన్ష్నాథ్ ఫ్రెండ్స్, క్లాస్ మెంట్స్ సైతం విషెష్ తెలిపి శుభాభినందనలు తెలియజేశారు. ఆల్ ద బెస్ట్ మాష్టర్ రియాన్ష్ నాథ్.

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా కందుకూరు లో జరిగిన కార్యక్రమం





**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 22:**
శనివారం నాడు "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా భూగర్భజలాలు : హిమానీ నదుల – సంరక్షణపై కందుకూరు గ్రామంలో ప్లాంట్లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో, పీఆర్డీపీ ఎన్జీఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో రానున్న ఎండకాల తీవ్రత దృష్ట్యా నీటిని వృథా చేయకుండా చాలా పొదుపుగా వాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమఇండ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో మరియు ఇండస్ట్రీస్ ఆవరణలో వాననీటి సంరక్షణనిర్మాణాలు, ఇంకుడు గుంతలు,మరియు ఫాంపాండ్స్ తప్పక నిర్మించాలని తద్వారా భావి తరాలకు నీటి సంపదను వారసత్వంగా ఇవ్వాలని చెప్పటం జరిగింది అలాగేపాల్గొన్న వారితో నీటి పొదుపు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి ఎస్, మాధవ రావు తో పాటు ఇండస్ట్రీస్ యాజమాన్యం,సిబ్బంది, కార్మికులు మరియు భూగర్భజలశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా లో బిజెపి బలోపేత్తానికి కృషి చేస్తా

- రంగారెడ్డి జిల్లా నూతన బిజెపి అధ్యక్షులు రాం భూపాల్ గౌడ్



**తుర్కయంజాల్ వెలుతురు మార్చి:**
భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన రాంభూపాల్ గౌడ్ గారిని శంషాబాద్ లోని వారి నివాసంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాం భూపాల్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లో అలాగే మీ మున్సిపాలిటీ లో పార్టీ బలోపేతం గురించి అందరు ప్రయత్నించాలని నా వంతు కర్తవ్యంగా నేను కూడా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తా అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి మోర్చా కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్ బిజెపి జిల్లా కోశాధికారి తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి సీనియర్ నాయకులు కందాల బల్ దేవ్ రెడ్డి కొంతం బాల్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ అర్జున్ గౌడ్ యంజాల శ్రీనివాస్ రెడ్డి బిక్షపతి రణ ధీర్ రెడ్డి రవి గౌడ్ల మారగొని విశాల్ గౌడ్ కుంభం శివ గౌడ్ సురేష్ గౌడ్ మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మగూడ గ్రామ సంరక్షణ ఆంజనేయ స్వామి దేవాలయంలో పాలక మండలి సమావేశం

**తూర్కయంజాల్ వెలుతురు మార్చి 22:**



శనివారం రోజున ఉదయము.8:00 గంటలకు పాలకమండలి సమావేశంలో శ్రీ సీతారాముల కళ్యాణం గురించి చర్చించి లాస్ట్ ఇయర్ ఎలా చేశామో అదేవిధంగా చేయాలని నిర్ణయించడం జరిగినది, మహా శివరాత్రి కార్యక్రమాలు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుండి నిర్వహించిన పున్న శ్రీనివాస్ నేత, మల్లారెడ్డి, అజయ్ గౌడ్ ఈ ముగ్గురికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ గౌరవప్రదంగా సన్మానించడం జరిగినది





# దశదినకర్మ

## 23-03-2025

నీ రూపం మా కళ్ళ ఎదుటనే ఉంది.
నీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి.
నీ చిరునవ్వుమాకు కనిపిస్తూనే ఉంది.
నీవు లేవని మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది.
నీవు మా మధ్య లేకున్నా మా అందరి మనసులో
నీ హృదయాన్ని పలకరించగలవని ఆశతో జీవిస్తున్నాము......
**నీ పవిత్ర ఆత్మ శాంతికే ప్రార్థిస్తూ**

**భర్త:**
పాండాల నరసింహ గౌడ్

**కూతుర్లు అల్లుళ్ళు:**
బొడిగె రమాదేవి-రవీందర్ గౌడ్
బైరు హైమావతి-సతీష్ గౌడ్
నాతి స్వప్న-శ్రీనివాస్ గౌడ్
బైరు అశ్విని-కృష్ణ గౌడ్

**కుమారుడు కోడలు:**
పాండాల కిరణ్ కుమార్ గౌడ్ బిందు
మనుమరాళ్లు మనుమలు
మరియు బంధుమిత్రులు

**కార్యస్థలం:-**
మజీద్పూర్ గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా,

## చండూరు సి.ఐ. ఆదిరెడ్డి కి ఘనంగా సన్మానం



**వెలుతురు చండూర్ మార్చి 22:**
శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశం, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గండూరి జనార్దన్, కారింగు రామ్మూర్తి, సంకోజు బ్రహ్మం, ఇరిగి వెంకటేశం, అందిర్కా రాజశేఖర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంగడిపేట గ్రామంలో నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే



**వెలుతురు చండూర్ మార్చి 22:**
చండూరు మున్సిపాలిటీ ఐదవ వార్డు లో ఎండాకాలం కావడంతో నీటి ఎద్దడి వస్తుందని ముందస్తు జాగ్రత్తతో మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సమాచారం ఇవ్వగానే అంగడిపేట గ్రామ ప్రజలకు ఎండాకాలంలో నీటికి ఇబ్బంది లేకుండా చేయాలని తన ఎస్.డి.ఎఫ్. నిధులనుండి తక్షణమే మోటార్ పంపుసెట్ మంజూరు చేయడమైంది . శనివారం రోజు పంపు సెట్ ఫిట్ చేసి నీళ్ళు పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేశం, సంకోజు బ్రహ్మం, కారింగు రామూర్తి, గండూరు జనార్దన్, ఇరిగి వెంకటేశం, అందిర్క రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

- అనంత చంద్ర శేఖర్ గౌడ్



**చండూరు వెలుతురు మార్చి 22:**
శనివారం రోజున చండూరు మున్సిపాలిటీ లో ఫిబ్రవరి 23 తేదీన చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మన ప్రియతమ నాయకులు రాజగోపాల్ రెడ్డి గారి వ్యక్తిగత కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష జరిపి కళ్లజోళ్లు రాసిన వాళ్లకు ఈరోజు మున్సిపాలిటీ ఆఫీసు పక్కన గెస్ట్ హౌస్(రహదారి బంగళ ) దగ్గర చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేశం,కారింగు రాముర్తి, గండూరి జనార్దన్, భూతరాజు దశరథ,కల్లెట్ల మారయ్య , మాసకృష్ణ,ఇరిగి వెంకటేశం, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, నల్ల సత్యనారాయణ,జులూరు వెంకటేశం,రాజేంద్ర ప్రసాద్, జవిద్ , ఖలీల్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహిద్ పటేల్‌కు ఆహ్వానం .



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 22 .**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం, కమలాపూర్ గ్రామంలో ఈ నెల 27వ తేదీ గురువారం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహిద్ పటేల్‌ను ఆహ్వానం పలికి, ఆహ్వాన పత్రాలను అందజేసిన భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం. ఈ సందర్భంగా మోహిద్ పటేల్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయడానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 22 :**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో గల హొటల్ హైవే 9 లో భారత మాజీ భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి శతజయంతి ఉత్సవాలు మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. అందులో భాగంగా అటల్ బిహారీ వాజ్పేయి గారు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ సడక్ యోజన పథకం ప్రవేశపెట్టినారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ అటల్ జి మౌలిక వసతుల కల్పనలో తనదైన ముద్ర వేశారని భారత్ ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన కృషి శ్లఘానీయం అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల భారత్ పలు విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని అటల్ జి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి ,కాసుల వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్ ,బత్తుల జంగయ్య గౌడ్, చిలుకని మల్లేశం యాదవ్, పాలకూరల జంగయ్య గౌడ్,సాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, వనం ధనంజయ, పిల్ల బుచ్చయ్య,గోశిక పురుషోత్తం, కడవేరు పాండు, గట్టు మొగలయ్య, తడక సురేఖ, ఉడుగు విజయలక్ష్మి, చేకూరి వెంకటేశం, అమృతం దశరథ ,గోశిక బిక్షపతి, పర్ని శ్రీనివాస్ రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, బొల్లమోని మమత, పెద్ద గొని జంగయ్య ,బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య,శ్రీశైలం బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణు, ఇటికాల దామోదర్ రెడ్డి, మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి జోగు అంజన్న

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 22**
తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ వేయాలని, ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి అనేక రూపాలలో



ఉద్యమకారుల ఆకాంక్షలైన వివిధ అంశాలపై విన్నవించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ముఖ్యమంత్రి కి ఉత్తరాలు రాయడం జరిగిందని, అసెంబ్లీ సమావేశాలలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు కునంనేని సాంబశివరావు ఉద్యమకారుల ప్రస్తావన తీసుకరావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం శ్రమిస్తుందని, ఉద్యమకారుల హక్కులను సాధించే వరకు తన అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆయన అన్నారు.

## కరువు మండలంగా ప్రకటించాలి అని వినతిపత్రం అందజేత

- సంస్థాన్ నారాయణపురం మండల బీజేపీ



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 22:**
భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులడు సుర్వి రాజు గౌడ్, అధ్యర్యంలో మన మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి అని డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎం.ఆర్.ఓ కార్యాలయం వద్ద బీజేపీ శ్రేణులు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని వరి రైతులు తీవ్ర నష్టాపోయారు. రాష్ట్రా ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.ఎండిన వరి పంటకు తక్షణమే ఎకరానికి 30వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. మండలం రైతుల చిరకాల కోరిక పంట పొలాలకు కృష్ణ నది ద్వారా సాగునీరు అందించాలి అని అనేక సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ ప్రాంత రైతుల కోరిక తీరడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత సాగు నీటి ప్రాజెక్టు లకు ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నర్సింహా, బీజేపీ నాయకులు జగత్,జక్కార్తి భిక్షం,బద్దం యాదయ్య, బుచ్చిరెడ్డి, సుధాకర్ రెడ్డి,నర్సింహా, కిసాన్ మండల బీరప్ప, నర్రి నర్సింహా, మల్లేష్,ఎలిజాల శ్రీను, నరేందర్ నాయక్, వెంకట్ రెడ్డి,శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలే అభివృద్ధి భారత్ కి సోపానం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి ఎల్ ఎన్ రెడ్డి

**తొర్రూరు వెలుతురు మార్చి 22 :**
భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ తొర్రూరు మండల ప్రోగ్రామ్ కన్వీనర్ చెన్నోజు విజయకుమార్ అధ్యక్షతన కిరాణం మర్చెంట్ వెల్ ఫేర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమినార్ లో అయన మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యానిర్వహణ సమయం వృధా అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో దేశం ఆస్తిత్వం పాలుకావడానికి ప్రధానకారణం పార్లమెంట్ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల్లో అస్థిరత తీసుకరావడంతో దేశం ప్రతి రెండూనెలాలకొకసారి ఎన్నికల వాతావరణం లోకి అకారణంగా నెట్టివేయడం జరుగుతుందని దీనివల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టంగా క్షేత్రస్థాయినుండి బలపడాలంటే జమిలి ఎన్నికలే శరణ్యమని అన్నారు. ఈ సెమినార్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జంజిరాల నాగరాజు అసెంబ్లీ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ రావు బిజెపి జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ రూరల్ అధ్యక్షుడు





గట్టు రాంబాబు ఛాంబర్ ఆఫ్ కమర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ మాజీ ఎంపిటిసి సభ్యురాలు సాయిని ఝాన్సీ రూరల్ ప్రోగ్రామ్ కన్వీనర్ నిమ్మల సంపత్ దేవరకొండ విష్ణువర్ధన్ కో కన్వీనర్ లు దుపగుంట్ల విజయ, కొండా యాకన్న మంగళ పల్లి యాకయ్య అలిసేరి రవిబాబు బొచ్చు సురేష్ రాయపురం రాజ్ కుమార్ కాగు నవీన్ గట్ల భరత్ నూకల నవీన్ యాదవ్ గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ గుండా సురేష్,చలపతి రాజు,శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్ వినయ్ శర్మ కొంపల్లి హరీష్ జగదీశ్, విశాల్ గొనె మహేష్, మార్క సందీప్, తేజస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ లో నీటి సమస్య లేకుండా చూస్తాం: మహాలక్ష్మి రామన్ గౌడ్



**వెలుతురు, హిమాయత్ నగర్, మార్చి 22:**
హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలో వేసవి కాలం లో ఎలాంటి నీటి సమస్య లేకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహా లక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు, డివిజన్ లో 30 ఏండ్ల కింద ఉన్న పైపు లైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు, అయితే అధికారులతో సమీక్ష నిర్వహించి డివిజన్ లో ఎక్కడ అయితే నీటి సమస్య ఉందో గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు , అలాగే అన్ని చోట్ల నీటి సరఫరా కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మహా లక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు,

## తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బుడగ జంగాల కులస్తులు



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చి 22 :**
మా 30 ఏళ్ల కల ఎస్సీ వర్గీకరణ చేపట్టినందుకు అత్యంత వెనుకబడిన మా 15 కులాలను గ్రూప్ ఎ లో చేర్చినందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ తెలంగాణ బేడ బుడగ జంగాల హక్కుల దండు చౌటుప్పల మండల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు వినతి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, దామోదర్ రాజ నరసింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేవల్ల చంద్రయ్య, మండల కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్ ప్రధాన కార్యదర్శి పస్తం యాదయ్య, టి దశరథ, ఎస్ సుదర్శన్, గంగ రాములు, కే భుజంగము, పి మహంకాళి ఆర్ లింగస్వామి, పి యాదయ్య, టి జంగయ్య, టి యాదయ్య, పి వెంకటేష్, ఈ నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక..



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 22**
మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని వారు సూచించారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 22**



ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బీఆర్ఎస్ కొమ్మాయిగూడెం గ్రామ అధ్యక్షులు బుర్రశ్రీశైలం యాదవ్.ఓయు క్యాంపస్ లో ఉద్యమాలు, ధర్నాలు, మీటింగులు పెట్టరాదని గవర్నమెంట్ అనౌన్స్ చేసినందుకు గాను ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ వ్యతిరేఖించినందుకు గాను, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ను అరెస్టు చేసారని, ముట్టడికి గానీ , ధర్నాకు గానీ, ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా, పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు.బీఆర్ఎస్ కొమ్మాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్,గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేష్ లను కూడా అక్రమంగా అరెస్ట్ చేసారని, విద్యార్థులకు బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించలేదని, విద్యార్థుల కు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇంతకు ముందు పెండింగ్ రీఅంబర్స్మెంట్కు, ఫీజులకే సరిపోవని, ఈ విద్యా సంవత్సరం బడ్జెట్ లేకుండా స్కూల్స్ ఎలా నడిపిస్తారని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన, సందర్భంలో ముందస్తు గానే, బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్ అన్నారు.

## మైక్ సెట్ ను ముత్యాలమ్మ దేవాలయానికి బహూకరణ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 22 :**
పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయానికి చిలువేరు మంగయ్య సుశీలమ్మ(మణికంఠ మిల్క్ సెంటర్) వారు మైక్ సెట్ ని బహుకరిస్తూ దేవాలయ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్ గారికి అందజెయ్యగా ఈ సందర్భంగా వారికి మా దేవాలయం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ అలాగే అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలి అని కోరుకున్నట్లు తెలిపారు.

## కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ గా ఉద్యోగం సాధించిన సుభాష్ కి ఘన సన్మానం

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 22:**



సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన ఏలే నరసింహ పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్ర బోస్ కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ గా ఉద్యోగం సంపాదించుకోన్న సందర్భంగా శ్రీ మార్కండేశ్వర దేవాలయం కమిటీ కార్యవర్గం శనివారం దేవాలయం లో సుభాష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుభాష్ మార్కండేయ స్వామి ఆశీస్సులతో మారెన్నో ఉన్నత స్థాయికి ఎదుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయం అధ్యక్షులు సూరపల్లి కుచేల్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఏలే నర్సింహా,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిలు మాకం శ్రీనివాసులు, కర్నాటి నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు మాకాం యాదగిరి, గంజి రాములు, దోర్నాల అంజయ్య, సూ రపల్లి రాములు, సింగం భాస్కర్ తదితరులు. పాల్గొన్నారు.

## గ్రాండ్ గా అంకుర్ స్కూల్ అన్యువల్ డే





**వెలుతురు నారాయణఖేడ్ మార్చి 22 .**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని అంకుర్ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం గ్రాండ్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామచందర్ మాట్లాడుతూ అంకుర్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో పిల్లలను ఆల్ రౌండర్ గా డెవలప్మెంట్ చేయడానికి యాక్టివిటీ బేస్డ్ లర్నింగ్ తో పాటు,సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిన్నారుల తెలంగాణ ఫోక్ సాంగ్స్, లవకుశ రామాయణ గాధ, శివతాండవం,అమ్మవారి నృత్య కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ సుస్మిత, ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి, ట్రస్మా నారాయణఖేడ్ ప్రైవేట్ స్కూల్ యూనియన్ అధ్యక్షులు కమ్మరి ప్రకాష్, ట్రెసరర్ ప్రభాకర్, ఓం ప్రకాష్, పేరెంట్స్ పాల్గొన్నారు.

## బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన





**జహీరాబాద్ వెలుతురు మార్చి 22:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం ఖానాపూర్, కొత్తూరు గ్రామంలో మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మన హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోహీర్ ఎస్ ఐ సతీష్ విచ్చేసి రిబన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రోజు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి కోహీర్ మండలంలోని నలుమూలల గ్రామాల నుండి ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్, బీపీ, జెనరల్ చెక్కప్స్, కంటి నిపుణులు, గైనకాలంజీస్ట్, హస్తమాలాజిస్ట్ వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే సంగారెడ్డి జిల్లా మన ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన అసుపత్రి డాక్టర్లు గైనకాలజిస్ట్ సబిత, జనరల్ ఫిజిషియన్ సాయికృష్ణ, కంటి నిపుణులు సుహాస్, డి ఎం ఓ చందన, ఆసుపత్రి సిబ్బంది ప్రజాప్రతినిధులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## బడ్జెట్లో ఎస్సిలకు కేటాయించిన నిధులను 100 శాతం ఖర్చు చెయ్యాలి

- ఏఎంసి డైరెక్టర్ అశోక్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 22:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సిలకు 40 వెయ్యిల కోట్లకుపైగా నిధులను కేటాయించడంపై మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ హర్షం వ్యక్తం చేస్తు కేటాయించిన నిధులను 100 శాతం ఖర్చు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లేదా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంతపెద్దఎత్తున నిధులు కేటాయించలేదని, బీఆర్ఎస్ హయాంలో దళితుల కోసం దళిత బంధు పేరిట నియోజకవర్గంలోని ఒక్కో గ్రామానికి ఎంపిక చేసి ఇష్టరాజ్యంగా 10 లక్షలు ఇచ్చిన ఆ లబ్ధిదారుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని, గత వారం రోజుల క్రితం బీసీ, ఎస్సి, ఎస్టీ, మెకీనార్టీలకు స్వయం ఉపాధి కల్పించెందుకు ప్రభుత్వం ఇస్తున్న 4 లక్షల రాయితితో కూడిన రుణాలను ఎస్సీ లకు పెద్దఎత్తున ఇచ్చి బడ్జెట్లో కేటాయించిన నిధులను 100 శాతం ఖర్చు చెయ్యాలని కోరారు.

## పటాన్‌చెరు ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన 'కాట'





**పటాన్‌చెరు వెలుతురు మార్చి 22:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్షలు విరమించారు.

## బీసీలను ఇబ్బంది పెడితే అంబులెన్సు కన్నా వేగంగా వస్తాం

- పెద్దమందడిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి
- మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో ఆర్టీసీ అధికారులు
- రైతుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్









**వెలుతురు , వనపర్తి జిల్లా మార్చి 22:**
పేద ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే... అంబులెన్సు కన్నా వేగంగా వస్తామని...ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా...ఎంత వరకు వెళ్ళడానికైనా సిద్ధమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆయన నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి అన్యూహ స్పందన లభించింది. ముందుగా మండల కేంద్రం లోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా పర్యటిస్తూ సమస్య లను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం లోని బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ను అందించిన ఘనత పెద్ద మందడి మండలానికి దక్కిందన్నారు. ఇటు జిల్లా కేంద్రానికి అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికి అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు. పేరుకే పాత మండలం అయినా గత ప్రభుత్వంలో నాయకులు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప అభివృద్ధి చేయాలని అలోచించిన పాపాన పోలేదని, చివరికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని పెద్దమందడి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని మరియు ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించి, బస్సులను రెగ్యులరుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా...రైతాంగానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నాడని, ఆ దిశగా ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని ఆయన రైతులకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని,, బీసీ యువకుడిని పోలీసులు కొడితే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజరును కలిసి పెద్దమందడికి బస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు. స్పందించిన డిఎం పెద్దమందడి మండల కేంద్రానికి రేపటి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, అదేవిదంగా ఆర్టీసీ బస్టాండులలో సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు వివి గౌడ్, గిరిజా సురేందర్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, నాగరాజు యాదవ్, తిరుపతయ్య గౌడ్, పాండురంగ, నరసింహా, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## అధిక సాంద్రత పత్తి పంటపై రైతులకు అవగాహన

- ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ



**జహీరాబాద్ వెలుతురు మార్చి 22:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని రైతువేదిక పీచర్యాగడి వద్ద ఏరువాక కేంద్రం సంగుపేట్ వారి ఆధ్వర్యంలో శనివారం అధిక సాంద్రత పత్తి పంటపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమం కోహిర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ పర్యవేక్షణలో సాగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో వేసిన పత్తి పంట సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు 22,222 లేదా 25,000 మొక్కలు వస్తాయి, తక్కువ పంటకాలము వల్ల ఒకేసారి పూత కాయలు రావడం వలన పంట తొందరగా చేతికి వస్తుంది, అలాగే రైతులకు పత్తి పంటపై ఎక్కువ గాయపరిచే గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతిలో సాగు చేయడం ద్వారా పూత కాత ఎక్కువ వచ్చి రైతుకు మేలైన దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు, అలాగే పంట కాలం తగ్గి రైతుకు రెండు పంట సాగు చేసుకుంటాము ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం - దిద్గి ( డీడీఎస్) ప్రోగ్రాం కోఆర్డినేటర్ వరప్రసాద్ పత్తి సాగు పంట యాజమాన్య పద్ధతులు మరియు అధిక సాంద్రత పద్ధతిలో లాభాలు రైతులకు వివరించారు. ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు రమేష్ మరియు స్నేహలత రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, కోహిర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏరువాక కేంద్రం వైపి 1- ఎస్. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన తిమ్మాపూర్ జేఏసి సభ్యులు..



**తిమ్మాపూర్ వెలుతురు మార్చి 22:**
తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహాల ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేయించేలా సహకరించాలని కోరుతూ తిమ్మాపూర్ మండల జేఏసి సభ్యులు శనివారం రాత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని జేఏసీ సభ్యులు తెలిపారు. రెండేళ్ల నుండి ప్రతీ రోజు ఆర్ టి సి అధికారులు బందోబస్తు పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని సంజయ్ కి తెలిపారు. వెంటనే విగ్రహాల ముసుగులు తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సభ్యులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య లు కోరారు.మాజీ మేయర్ వై. సునీల్ రావ్, పార్టీ నాయకులు సొల్లు అజయ్, బత్తుల లక్ష్మీనారాయణ జే ఏ సి సభ్యుల వెంట ఉన్నారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/- రూపాయల చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

- కన్విన్షన్ శాతం పెంచాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22**



నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా అన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ , బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి . కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## పదోవ తరగతి వార్షిక పరీక్షలు
# పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22**



జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గర్మిళ్ళ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి సందర్శించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల రెండవ రోజు 9 వేల 185 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 3 మంది హాజరు కావలసి ఉండగా ఒక్కరు హాజరయ్యారని, మొత్తంగా 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రశ్నాపత్రాల స్టోరేజ్ పాయింట్ను సందర్శించి ప్రశ్నాపత్రాల పంపిణీ విధానాన్ని పరిశీలించిన అనంతరం మంచిర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, హాజీపూర్ లో 1, లక్షెట్టిపేటలో 2, దండేపల్లిలో 2, జన్నారంలో 1 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. జిల్లా విద్యాధికారి మంచిర్యాలలో 5, నస్పూర్లో 1 పరీక్షా కేంద్రాలను, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ 1 పరీక్షా కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

- కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

**సిద్దిపేట, మార్చి22( వెలుతురు):**

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.





# టెస్టులనుండి సర్జరీలదాకా.. అంతా ఉచితం

- మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం
- కరీంనగర్ ప్రజలంతా ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు వినియోగించుకోండి
- ప్రైవేట్ ఆసుపత్రులపై సర్కార్ నియంత్రణ కొరవడింది
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి
- ఆయుష్మాన్ భారత్ ను తెలంగాణలో పక్కాగా అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది ఆయుష్మాన్ భారత్ కార్డులతో లబ్ది పొందుతున్నారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- కరీంనగర్ చామనపల్లిలో 3 రోజుల ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం








**కరీంనగర్ వెలుతురు మార్చి 22:**

వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో "ఉచిత మెగా వైద్య శిబిరం" ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. శనివారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే "ఉచిత మెగా వైద్య శిబిరం"ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల కౌంటర్లను కలియదిరిగారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఓ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నారంటే…

చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. పేదలకు మంచి చేసే కార్యక్రమం. వాళ్ల ప్రాణాలను కాపాడే కార్యక్రమం. ఎందుకంటే డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదు. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారు. మరికొందరు వ్యాధి ముదిరేదాకా నిర్లక్ష్యంగా ఉంటూ చావును కొనితెచ్చుకుంటున్నారు. ఎందుకంటే పేదలు, మధ్య తరగతి ప్రజలకు వ్యాధి నిర్ధారణే ఓ పెద్ద "పరీక్ష". ఇట్లాంటి వారి కోసమే 'ఉచిత మెగా వైద్య శిబిరాలు".

ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తెలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు. MRI, CT స్కాన్, X-రే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఓ శ్రీ ఇనిష్ మర్చంట్ కు నా ప్రత్యేక అభినందనలు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నా.

బాధాకరమేందంటే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంవల్ల రోగాలు ముదిరిపోయేదాకా బయటపడటం లేదు. తద్వారా ప్రాణాలు పోతున్నాయి. హెపటైటిస్ వ్యాధితో ప్రతిరోజు 3వేల 500 మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. క్షయ వ్యాధితో నిత్యం వేలాది మంది చనిపోతున్నారు. క్యాన్సర్ వ్యాధితో నిత్యం మృత్యువుతో పోరాడుతున్న వారు మన రాష్ట్రంలోనే లక్షల సంఖ్యలో ఉన్నారు. దీనికి కారణం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోకపోవడమే.

అట్లాగే గుండె పోటుతో చనిపోతున్న వారిలో కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజలే ఎక్కువగా ఉన్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయి. అట్లాకాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంవల్ల ఆయా వ్యాధులున్నట్లు తేలితే మొదటి స్టేజీలోనే ఆ రోగాలను పూర్తిగా నయం చేయవచ్చు. ప్రాణాలను కాపాడటమే కాకుండా సాధారణ మనషులుగా మార్చేలా చికిత్స మనకు అందుబాటులో ఉంది.

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోంది. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశముంది. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు.... అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్' మాత్రమే. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోంది. అయితే ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల 'ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే







ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని కోరుతున్నా. తద్వారా పేదల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నా.

ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడటంతో మెడిసిటీ డాక్టర్లు చేస్తున్న క్రుషి భేష్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు ఏమైనా వ్యాధులు ఉన్నాయని తెలిస్తే వాటికి చికిత్సకు అవసరమైన మందులు ఇవ్వడం, సర్జరీలు అవసరమైతే పేదలను ఉచితంగా బస్సుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ కార్డులుంటే వారికి ఆపరేషన్లు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యవంతులుగా మార్చి ఇంటికి పంపుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని, డాక్టర్లను, సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం

- లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులు
- వికసిత్ ఎన్టీఆర్ జిల్లా సాకారానికి సమష్టిగా కృషి
- ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

**విజయవాడ,మార్చి22( వెలుతురు:**




వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని.. లక్ష్యాల సాధనలో అధికారులే రథసారథులని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. శనివారం లంకా దినకర్ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమైన వికసిత్ భారత్ - 2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు రూపమైన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు తద్వారా వికసిత్ ఎన్టీఆర్ జిల్లా సాకారానికి అవసరమైన కార్యాచరణ, సవాళ్లను అధిగమించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై సమావేశంలో చర్చ జరిగింది. ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, 2019-24 మధ్య అవకతవకలు, ప్రతి గ్రామంలో ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు అందించే సంకల్పంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఇచ్చిన నిధుల పనుల్లో మందగమనం, విజయవాడ బైపాస్ పనుల పురోగతి, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లఖ్‌పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. అనంతరం లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ దీర్ఘకాలిక వనరుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యానికి అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్లు, పైప్ లైన్లతో సవరించిన డీపీఆర్‌తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. గత అయిదేళ్లలోని అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగమయ్యేలా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచన ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి కేంద్రప్రభుత్వం 2016లో రూ. 460 కోట్లు- విడుదల చేసినా ఇప్పటివరకు పూర్తికాకపోవడానికి కారణం నాటి జగన్ ప్రభుత్వం, కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడమేనని అన్నారు. కార్పొరేషన్ నిధులు డైవర్షన్ చేసినందున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికాలేదన్నారు. తొమ్మిదేళ్ల కిందట వేసిన అంచనాలతో ఇప్పుడు పని పూర్తికాదు కాబట్టి సవరించిన అంచనాలతో డీపీఆర్ తయారు చేసి, నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ఉపాధి కూలీ రూ. 300 వచ్చేలా అధికారులు కృషిచేయాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 49,358 మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని నిర్దేశిరచుకుంటే అంతకుమించి 50,470 మందిని గుర్తించడం జరిగిందన్నారు.

డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద స్వయం సహాయక గ్రూపులకు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూరుతుందని, కేంద్ర ప్రభుత్వం డ్రోన్లపై సబ్సిడీ ఇస్తోందన్నారు. భవానీ ద్వీపంలో వసతులకు రూ. 18 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందాయని.. ప్రకాశం బ్యారేజ్, పవిత్ర సంగమంలను పర్యాటకులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాల నిర్వహణపైనా చర్చ జరిగినట్లు- తెలిపారు. కొండపల్లి కోటను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి, కొండపల్లి బొమ్మలకు అవసరమైన ముడి సరుకుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. గాంధీ హిల్, బాపు మ్యూజియం, అంబేద్కర్ స్మృతి వనం పర్యాటకులను ఆకట్టు-కునే విధంగా ప్రచారం చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఎన్‌టీ-ఆర్ జిల్లాలో సేవల రంగంలో ఉపాధి అవకాశాలు పెంచి స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు కృషిచేయాలని సూచించినట్లు- తెలిపారు. జిల్లాలోని ప్రముఖ దేవాలయాలతో ఆధ్యాత్మిక సర్క్యూట్ ఏర్పాటు-పైనా సమావేశంలో చర్చించినట్లు- తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబంధించి 2019 - 24 మధ్య నాణ్యత లేకుండా పనులు చేయడం లేదా సకాలంలో పనులు పూర్తి చేయకపోవటం, పురోగతి లేని కాంట్రాక్టులు రద్దు చేసి, దీర్ఘకాలిక నీటి వనరుల ఆధారంగా పనులు పునః ప్రారంభం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి. ఈపథకం కింద కనిష్టంగా రూ. 30 వేలు, గరిష్టంగా రూ. 78 వేలు రాయితీని కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. స్వయం సహాయక సంఘాల గ్రూపులతో అనుసంధానమై నిర్దేశిరచిన లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించడం జరిగింది.

నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్ పథకం పురోగతిపైనా ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగింది. ఇప్పటికే 145 ఫీడర్లు ఉండగా, కొత్తగా 63 ఫిడర్స్ ఎంపిక చేసి మొత్తం 56 మెగావాట్ల ఎ÷-లాంట్ కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1,22,204 మంది రైతులు సంవత్సరానికి రూ. 6 వేలు కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారు. గత ఆరేళ్లలో రూ. 440.23 కోట్ల లబ్ధి జిల్లాలోని రైతులకు చేకూరింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రైతులకు ప్రకృతి సేద్యంపై అపోహలను తొలగించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ, రూ. 15 వేల విలువైన టూల్ కిట్, సబ్సిడీ, తక్కువ వడ్డీపైన బ్యాంకు రుణం కోసం జిల్లాలో 48,308 దరఖాస్తులు రాగా, 2,893 వేల మందికి శిక్షణ పూర్తయి 516 మందికి బ్యాంకుల నుండి రుణాలు ఆమోదం వచ్చి 407 మందికి రుణాలు మంజూరయ్యాయి. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తిని పెంచడం, ఆవులు, గేదెలను సబ్సిడీ పై రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామాలలో నివసించే వారికి అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తోందని లంకాదినకర్ వివరించారు.

## ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

- అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

హైదరాబాద్,మార్చి22( వెలుతురు):
ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మ్నొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## సైకో వీరంగం.. రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

- పలువురికి గాయాలు

హైదరాబాద్,మార్చి22( వెలుతురు):
రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్నొచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి22( వెలుతురు:
ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

## సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్


- విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్, మార్చి22( వెలుతురు:
తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది, కానీ తదుపరి నిర్ణయం తీసుకునేందుకు మరింత సమయం కావాలని, విచారణను మార్చి 24కు వాయిదా వేసింది.


# హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

- అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా
- అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే
- తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా
- అనన్య నాగళ్ల వెల్లడి




హైదరాబాద్,మార్చి22( వెలుతురు ):
బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫోటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది.మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.


# బీసీ రిజర్వేషన్ కు కేంద్రం మోకాలడ్డు




హైదరాబాద్, మార్చి22( వెలుతురు:
లంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపించడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 28-29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతుందని, ఇదొక విప్లవాత్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన. రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

# ఎంపీలు నో అంటుంటే... ఎమ్మెల్యేలు ఎస్

హైదరాబాద్, మార్చి22( వెలుతురు ) :
కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు.. తెలంగాణ బీజేపీలో రచ్చకు దారి తీసింది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం అనుమతివ్వాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది రేవంత్ ప్రభుత్వం. బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ తరపున ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ మాట్లాడుతూ అనేక అంశాలను ప్రస్తావించారు.ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట.ఆయన ప్రస్తావించిన మాటలు పార్టీలో సెగలు పుట్టిస్తున్నాయి. పార్టీ లైన్‌కు క్వైట్ అపోజిట్‌గా..అసెంబ్లీలో పాయల్ శంకర్ కామెంట్స్ చేశారని అంటున్నాయి పార్టీ శ్రేణులు. ముఖ్యంగా మేమెంతో మాకంతే అనే కాంగ్రెస్ నినాదాన్ని ఆయన ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలే కాదు శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు పాయల్ శంకర్. ఈ కామెంట్స్ బీజేపీలో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎంపీలుగా అన్నట్లుగా మారాయట.బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అనుకుంది. కాంగ్రెస్ అలా అనుకోవడానికి కారణం ముస్లింలను బీసీల్లో కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడమే. బీసీలతో కలిపి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీజేపీ ముందు నుంచి వ్యతిరేకిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని అమిత్ షా పదే పదే ప్రస్తావించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఆ రిజర్వేషన్లను



బీసీలకు ఇస్తామని ప్రకటించారు.కానీ అందుకు భిన్నంగా అసెంబ్లీలో ముస్లింలతో కలిపి ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మద్దతు తెలపడం ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చకు దారితీసింది. ఎమ్మెల్యేలు బీసీ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీజేపీ ఎంపీలు వ్యతిరేకిస్తున్నారట. పార్టీ లైన్‌లో ఉన్నవారు ఎవరైనా ముస్లింలతో కలిపి బీసీ రిజర్వేషన్లు ఉన్న బిల్లును వ్యతిరేకిస్తారని..అలాంటి బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు ఎలా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అంటున్నారట. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ప్రతి మాట జాతీయ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉందంటున్నారట.తమ పార్టీని ఇరకాటంలో పెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని బీజేపీ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారట. బీసీలకు రిజర్వేషన్లు అంటూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు తీసుకోవడంతో బీజేపీ జాతీయ నాయకత్వం ఇరకాటంలో పడ్డట్టు అయిందట. 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేర్చేందుకు కేంద్రం దగ్గరకు సీఎం రేవంత్ రెడ్డి డెలిగేషన్ తీసుకెళ్తే బీజేపీ నేతలు వెళ్ళాలా లేదా అన్న దానిపై చర్చ నడుస్తోంది. బీజేపీలో ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ముస్లింలతో కూడిన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పైగా పార్టీ లైన్‌కు విరుద్ధంగా ముస్లింతో కూడిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఎమ్మెల్యేలు మద్దతు ఎలా ఇస్తారంటూ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యేలు చేసిన పనికి జాతీయ నాయకత్వం తలలు పట్టుకునే పరిస్థితి వస్తుందని ఎంపీలు టెన్షన్ పడుతున్నారట.ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట. బీసీ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపే విధంగా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ కావడంతో బీజేపీ ఇరకాటంలో పడింది. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు అన్నట్లుగా మార్చిందట. ఈ ఇష్యూ ఎటు వైపు టర్న్ తీసుకుంటుందో..బీజేపీ జాతీయ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

## రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి




**హైదరాబాద్,మార్చి22( వెలుతురు):**
హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్-విజ యవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రీ కుటీర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- **పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్**



**నిజామాబాద్, మార్చి22( వెలుతురు):**
నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భాస్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.

## కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ బోల్తా

- **16 మంది కూలీలకు గాయాలు**



**మంథని,మార్చి22( వెలుతురు):**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో 16మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

- **విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన**

**న్యూఢిల్లీ,మార్చి22( వెలుతురు):**
రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

# బీజేపీ వైపు యాంటి కాంగ్రెస్ ఓటింగ్

**హైదరాబాద్, మార్చి 22, ( వెలుతురు)**
రాజకీయాల్లో మౌనం కూడా ఓ భాషే అంటారు రాజకీయ విశ్లేషకులు. మౌనం చాలా సమస్యలకు పరిష్కారం అంటారు. మౌనం అనేక భావాలకు ప్రతీక అని ఎవరికి నచ్చిన భావాన్ని వారు తీసుకోవచ్చని కూడా అంటారు. రాజకీయ మౌనం పాటిస్తూ.. అప్పుడప్పుడు పార్టీ క్యాడర్ కు సంకేతాలు పంపుతున్న గులాబీ బాస్ కేసీఆర్ తీరు ఆ పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఎందుకంటే గతంలో ద్విముఖ పోటీగా తెలంగాణ రాజకీయాలు ఉండేవి. అందులో నెంబర్ వన్ పార్టీగా బీఆర్ఎస్, ఆ తర్వాతి స్థానాల కోసం కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెంబర్ గేమ్ మారింది. పోటీలోకి బీజేపీ వచ్చింది. బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక మూడో స్థానమో తెలియని పరిస్థితి ఉంది. సాంకేతికంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలను బట్టి చూస్తే బీఆర్ఎస్ ది రెండో స్థానం. కాని ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను బట్టి గులాబీ పార్టీ ఏ స్థానంలో ఉంది అన్న ప్రశ్న తలెత్తుతోంది.పదేళ్ల అధికార రాజకీయాలు సాగించిన బీఆర్ఎస్ కు గత శాసన సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ రికార్డ్ కొడదామనుకున్న కారు పార్టీకి కాంగ్రెస్ బ్రేకులు వేసి అధికార పీఠాన్ని తన్నుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేక చతికల పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 ఎంపీలు గెలిస్తే, బీజేపీ కూడా మిగతా 8 ఎంపీలను గెలుపించుకోగలిగింది. ఎం.ఐ.ఎం పార్టీ ఒక స్థానంలో గెలిచింది. పార్లమెంట్ లో గులాబీ ప్రాతినిధ్యమే లేకపోయిన పరిస్థితి. మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది. ఇటీవల జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే రెండు స్థానాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీ గెలుచుకుంది. ఈ గెలుపు అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ఎస్ ను షాక్ కు గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను బీజేపీ గెలిపించుకుంది, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మందిని గెలిపించుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరిని ఇలా బీజేపీ క్రమ క్రమంగా చాప కింద నీరులా తెలంగాణలో తన బలం పెంచుకుంటూ పోతోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకోవడం ఇప్పుడు బీఆర్ఎస్ లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎంపీ ఎన్నిల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందన్న చర్చ ఓ వైపు నడుస్తోంది. ఇది




నిజమా కాదా అన్న అయోమయంలో గులాబీ క్యాడర్ ఉంది. ఒక వేళ అదే నిజం అయితే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటి అన్న ప్రశ్నలను పార్టీలోని లీడర్లు వారితో పాటు క్యాడర్ సంధిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ ఏడాదిగా రాజకీయాలు చేస్తున్నాం, మరో వైపు బీజేపీ ప్రతీ ఎన్నికల్లో తన బలం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు బీఆర్ఎస్ గెల్చుకోలేకపోయింది. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు బరిలోకే దిగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రెండో స్థానంలో ఉండి బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ పడాల్సి వస్తుందన్న నిరాశలో పార్టీ నేతలు, శ్రేణులు ఉన్నాయి. అటు కేంద్రంలో ఉన్న బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతున్నట్లు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.గత ఏడాదిగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. బీజేపీని మాత్రం చూసీ చూడనట్లు గులాబీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ వ్యతిరేక పవనాలు బీఆర్ఎస్ వైపు కాకుండా బీజేపీకి లాభం చేకూరేలా ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వ్యతిరేకతను రాజకీయ లబ్ధిగా మార్చుకునే విషయంలో గులాబీ పార్టీ వెనకపడిందన్న అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల వద్ద గులాబీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పైన విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేసీఆర్ ముందుఈ విషయాలను ప్రస్తావించేందుకు ముఖ్య నేతలు ప్రస్తావించినా గులాబీ బాస్ మౌనం దాల్చినట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినేతగా క్యాడర్ కు బీజేపీ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం బహిర్గతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయ ఇబ్బందులు తప్పవని ముఖ్యనేతలు సైతం అభిప్రాయపడుతున్నారుబీజేపీని దూకుడుగా ఎదుర్కోకపోతే మూడో స్థానంలో నిలవాల్సిన పరిస్థితి కారు పార్టీకి ఏర్పడుతుందని చెబుతున్నారు. అయితే ఏప్రిల్ 27 పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా అయినా పార్టీకి టార్గెట్ పార్టీ ఏంటి, మళ్లీ అధికారంలోకి రావాలంటే ఎలాంటి వ్యూహంతో సాగాలన్న స్పష్టత గులాబీ బాస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాగే బీజేపీ విషయంలో మౌనం పాటిస్తే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆపార్టీకి అడ్డుకట్ట వేయడం కష్టమని ఇది రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుందని, ఆ తర్వాత గులాబీ పార్టీ నుండి కమలం పార్టీకి నేతలు వలస వెళ్లే అవకాశం లేకపోలేదని విశ్లేషిస్తున్నారు.

# బెట్టింగ్ యాప్స్ తాట తీస్తున్న పోలీసులు




**హైదరాబాద్ మార్చి 22, ( వెలుతురు)**
తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్ గేమ్ లపై పోలీసులు ఫోకస్ చేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచనలతో ఏపీ, తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారణకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం అప్రమత్తమైంది. మెట్రో రైలు లోపల, మెట్రో రైలు కోచ్ లపై ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలను తొలగించాలని నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మెట్రో రైలు కోచ్‌లు, రైలు లోపల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లపై ప్రకటనలు ఉన్నాయని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవయ్యాయి. దీనిపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అప్రమత్తమైంది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు, బెట్టింగ్ గేమ్ ప్రకటనలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. తక్షణమే మెట్రో స్టేషన్లలో, మెట్రో రైలు కోచ్‌లపై, రైలు లోపల ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలు తొలగించాలని యాడ్ ఏజెన్సీలను, ఎల్ అండ్ టీ సిబ్బందిని ఆదేశించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ ఆన్‌లైన్ బెట్టింగ్ పై స్పందించారు. తెలంగాణలో బెటింగ్ యాప్స్‌పై 2017 నుంచి బ్యాన్ ఉందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ఇల్లీగల్ అని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు ఉంటాయన్నారు. తాము ఆన్‌లైన్ నుంచి ఇప్పటివరకు 108 బెట్టింగ్ యాప్స్ తొలగించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 800 వరకు కేసులు నమోదయ్యాయని శిఖా గోయాల్ వెల్లడించారు.యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావ్ హెచ్చరించారు.నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని సంస్థల్లో డబ్బు పెట్టుబడి పెట్టి ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని హెచ్చరించారు. తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని హెచ్చరించారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారుతున్నారు. అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటి కట్టడికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేస్తారని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నార్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ తెలిపారు.

# ఛెన్నైలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చెట్టాపట్టాల్ ?

**హైదరాబాద్, మార్చి 22, ( వెలుతురు)**
సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఏ అంశంలోనూ ఏకాభిప్రయం ఉండదని అనుకుంటారు. కానీ.. దక్షిణాదికి అన్యాయం విషయంలో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం వచ్చింది. స్టాలిన్ నేతృత్వంలో పోరాడేందుకు వారు సిద్ధమయ్యారు. శనివారం చెన్నైలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కీలక పార్టీల నేతల సమావేశానికి రేవంత్ తో పాటు కేటీఆర్ కూడా హాజరయ్యారుభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం చెన్నైకి వెళ్లింది. డీలిమిటేషన్ విధానంపై చర్చించేందుకు చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రస్తుత డీలిమిటేషన్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న , భవిష్యత్తులో జరగబోయే నష్టాలను ఎండగడుతూ, ఈ అన్యాయాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేటీఆర్ ప్రసంగించారు. కేటీఆర్ నాయకత్వంలో పలువురు బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కూడిన బృందం ఈ సమావేశంలో పాల్గొంది. ప్రస్తుత డీలిమిటేషన్ విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందని, దీని వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆది



నుంచి ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్, తన పార్టీ విధానాన్ని సమావేశంలో వివరించింది. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, దాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, ఈ అంశంలో అందరికన్నా ముందుండి పోరాడుతున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఈ రాష్ట్రాల ప్రజల భవిష్యత్తు కోసం కలిసి నిలబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల ఐక్యతను బలోపేతం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డీలిమిటేషన్ విధానంపై బలమైన వ్యతిరేకతను కేంద్రానికి చాటనుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది.మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హాజరయ్యారు. కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం శివకుమార్ హాజరు కాగా... తెలంగాణ సీఎం కూడా హాజరవ్వాలని శు క్రవారమే నిర్ణయించుకున్నారు.. స్టాలిన్ ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన నిర్వహించే సమావేశానికి స్థాయి తగ్గకుండా వెళ్లాలని హైకమాండ్ సూచించడంతో రేవంత్ కూడా వెళ్లారు. ముందుగా పీసీసీ చీఫ్ ను పంపాలనుకున్నారు.ఇప్పుడు ఇద్దరూ చెన్నైకి చేరుకున్నారు.ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ పై పోరాడుతోంది.మరో వైపు ఆ పార్టీ తో కలిసి బీజేపీపై పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఇది తెలంగాణలో కొన్ని రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ బీజేపీని .. బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ తోనూ కలిసి పని చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని బీఆర్ఎస్ ఎలా తన రాజకీయ విధానాలకు అనుగుణంగా మార్చుకుంటారన్నది ఆసక్తికరం.

## రష్మిక కోసమే స్పెషల్ సాంగ్



నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.

## టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

## మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్


### - నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నిహారిక పాదాలకు ఏమైంది..?

### నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు



దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హాలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్



కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



## సమంతపై వేణుస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య- శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీల పై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారు అంటూ వివాస్పద కామెంట్స్ చేసింది. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు. అలాగే ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ కు ఒళ్లంతా గాయాలే ఆ విషయం ఎవరికి చెప్పడం లేదు. అందుకే రాజా సాబ్ సినిమా రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వీడియో సోషల్ మీడియాతో పాటు సినీ సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారింది. దాంతో నెటిజన్స్ వేణు స్వామిపై మండిపడుతున్నారు.

# హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

**హైదరాబాద్ మార్చి 22, ( వెలుతురు)**

హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా మార్పు చెందుతోంది. ప్రపంచంలోని నలుమూలల నుంచి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ నగరానికి వస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉద్యోగులు నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశీయులు కూడా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగాలు చేస్తుండటం గమనార్హం. అందులోనూ ఐటీ రంగం రోజు రోజుకు అమాంతంగా పెరిగిపోతుండటంతో.. నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది.ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి. ఇండ్లు కొనటం అటుంచితే.. కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..!హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..




1. జయభేరి ది పీక్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్
అద్దె: రూ.4- 4.5 లక్షలు/నెలకు
నర్సింగిలో ఉన్న ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. క్లబ్ హౌస్, ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

2. ఫార్చ్యూన్ సోంటాలియా స్కై విల్లాస్, కోకాపేట
అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు
6,333-7,333 చదరపు అడుగుల 4BHK స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయి. గండిపేట్ చెరువు అందాలను ఆస్వాదించేందుకు ఇది బెస్ట్ ప్రాపర్టీ.

3. మై హోం భూజా, హైటెక్ సిటీ
అద్దె: గరిష్ఠంగా రూ. 3.2 లక్షలు/నెల
హైటెక్ సిటీలోని ఈ అపార్ట్‌మెంట్ 3, 4, 5%దీఎఖ% అపార్ట్‌మెంట్లతో లగ్జరీ లివింగ్ అనుభూతిని అందిస్తుంది. స్కై లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా లాంటి ఫీచర్లు ఉన్నాయి.

ఇక.. అపార్ట్‌మెంట్ల సంగతి అటుంచితే.. లగ్జరీ విల్లాల అద్దెలు వింటేనే షాక్ కొడుతుంది. మరి లగ్జరీ విల్లాల అద్దెలు ఎలా ఉన్నాయో చూద్దాం..

1. జయభేరి టెంపుల్ ట్రీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్
అద్దె: రూ.5-5.8 లక్షలు/నెలు
లగ్జరీ విల్లాలు, ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన గ్రీన్ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైంది.

2. ఆదిత్య కాసా గ్రాండ్, గండిపేట
అద్దె: రూ.4.5 లక్షల పైమాటే
4, 5%దీఎఖ% విల్లాలు, స్పేషియస్ ఇంటీరియర్స్, ప్రీమియం సౌకర్యాలతో టాప్ లగ్జరీ విల్లాల్లో ఇదీ ఒకటి.

3. మై హోం అంకుర్, తెల్లాపూర్
అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు
తెల్లాపూర్‌లో 4%దీఎఖ% విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, హై-ఎండ్ లివింగ్ అనుభూతితో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ఇది.

కేవలం ఇవే కాకుండా.. నగరంలోని ఆయా ప్రాంతాల్లో వెలిసిన ఆకాశాన్ని తాకే టవర్లలో ఇల్లు కొనటమే కాదు అద్దెకు ఉండటం కూడా చాలా ఖరీదుగా మారింది. లక్షల్లోనే అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

# భయ్యాసన్నీయాదవ్‌పై లుక్‌ఔట్ జారీచేసిన పోలీసులు




**హైదరాబాద్,మార్చి22( వెలుతురు):**

సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్‌ఫ్లూయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుంటామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అలాగే ఓయూలో బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఫిర్యాదు చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న జబర్దస్త్ వర్ష, హర్ష సాయిలపై జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్‌తో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. సినీ నటుడు అలీ సతీమణి జూబెద, లాస్య యూట్యూబ్ ఛానెల్స్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు.

# నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోని సింగరేణి

*72 మిలియన్ టన్నులు ఉత్పత్తి నిర్దేశించగా.. 65.90 టన్నులు మాత్రం ఉత్పత్తి*



**హైదరాబాద్,మార్చి22( వెలుతురు):**

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. భారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులు సాధించేందుకు శతవిధాలా ప్రయత్నించిన సింగరేణి చతికిల పడిపోయింది. మార్చి 21 నాటికి సింగరేణి సంస్థలో 65.90 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం కేవలం పది రోజులు మిగిలి ఉండడం 10 రోజుల్లో 6.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు ప్రస్తుత మార్చి నెలలో యావరేజ్‌గా ప్రతిరోజు రెండున్నర లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరుగుతుంది. అంటే మిగిలిన 10 రోజుల్లో కేవలం రెండున్నర మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశాలతో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన సాధ్యం కాదని ఇప్పటికే అధికారులు చేతులెత్తేశారు. గత ఏడాది ఇదే కాలంలో 67.63 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది గత ఏడాది కన్నా ఇప్పటికే 17.28 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడి ఉండడం వల్ల గత ఏడాది సాధించిన 70.02 మిలియన్ టన్నులు కూడా సాధించే అవకాశాలు కనిపించడం లేదు. బొగ్గు ఉత్పత్తి తగ్గడం లాభాలపై ప్రభావం చూపుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సింగరేణి సంస్థలు బొగ్గు ఉత్పత్తి వెనుకబడినప్పటికీ ఇప్పటికే ఇల్లందు ఏరియా 105% రామగుండం డివిజన్ త్రి ఏరియా 101% బొగ్గు ఉత్పత్తి సాధించడం విశేషం మార్చి నెలలో అధికారులు చేసిన కృషి కారణంగా కార్మికులు అధికంగా కష్టపడడం వల్ల భారీ బొగ్గు ఉత్పత్తి సాధ్యమైంది. మార్చి 1 నుండి 21 వరకు 5215470 టన్నుల లక్ష్యానికి గాను 5814588 టన్నులు (111%) సాధించింది. కార్మికులకు ప్రవేశపెట్టిన ప్రోత్సాహక బహుమతులు బొగ్గు ఉత్పత్తి మార్చి నెలలో పెరగడానికి కొంత తోడ్పడింది. ఏది ఏమైనా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గడాన్ని సీరియస్ గా పరిగణిస్తూ సింగరేణి యాజమాన్యం సమీక్ష చేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి సాధించి 72 మిలియన్ టన్నులు టార్గెట్గా నిర్ణయించింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 68.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమయ్యే అవకాశాలతో వెనుకబడి ఉన్నాం 3.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వల్ల అనుకున్నా ఆదాయం తగ్గి లాభాల్లో సైతం తేడాలు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్,మార్చి22( వెలుతురు):**

హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# రాధా... రాం...రాం..



**విజయవాడ, మార్చి 22, (వెలుతురు)**

వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సొదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు.1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు.ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు.అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

# ముగ్గురు ముఖ్య నేతల బ్యాక్ స్టెప్ ఎందుకు..

**ఒంగోలు, మార్చి 22, (వెలుతురు)**

అపోజిషన్‌లో ఉన్న పార్టీ నుంచి వలసలు కామన్. తెలుగు స్టేట్స్‌లో గత కొంతకాలంగా మనం ఇది చూస్తూనే ఉన్నాం. ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంపింగ్స్ జరిగితే..ఏపీలో ప్రతిపక్ష వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి వెళు తున్నారు లీడర్లు. ఇదంతా రాజకీయాల్లో కొత్తేమి కాకపోయినా..వైసీపీని వీడిన, వీడుతున్న పలువురు నేతల విషయంలోనే ఆసక్తికర చర్చ జరుగుతోంది. వైసీపీని వీడిన ముగ్గురు నేతల ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, లేటెస్ట్‌గా మర్రి రాజశేఖర్‌రెడ్డి..ఈ ముగ్గురు వైసీపీని వీడారు. ఇందులో బాలినేని శ్రీనివాస్‌రెడ్డి జగన్‌కు వరుసకు మామయ్య అవుతారు. విజయసాయిరెడ్డి జగన్‌తో పాటు 16నెలలు జైలులో ఉండి వచ్చారు. ఇక మర్రి రాజశేఖర్ అయితే జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెంట నడిచి లాయల్‌గా ఉన్నారు.పదవులు వచ్చినా రాకున్నా..టికెట్ ఇచ్చిన ఇవ్వకున్నా అధినేత మాటే శాసనంగా పార్టీలో కొనసాగారు. తనకు ఇష్టం లేకపోయినా 2019లో విడదల రజినికి టికెట్ ఇస్తే ఆమె గెలుపునకు సహకరించారు. తనకు మంత్రి పదవి ఇస్తానన్న హామీ నిలబెట్టుకోకపోగా.. విడదల రజినికి మినిస్ట్రీ ఇచ్చినా కూడా సర్దుకుపోయారు మర్రి రాజశేఖర్ఇలా ఎన్ని త్యాగాలు చేసినా గుర్తింపు లేదు.. కనీసం బుజ్జగింపులు లేవని ఆయన తన దారి తాను చూసుకుంటున్నారు.ఈ ముగ్గురు నేతలు పార్టీ వీడటం వైసీపీ క్యాడర్‌తో పాటు ఏపీ పాలిటిక్స్‌లోనూ చర్చనీయాంశంగా ఉంది. అయితే పార్టీని వీడుతూనే..జగన్ టార్గెట్‌గా వాళ్లు చేస్తున్న విమర్శలు వైసీపీలో చర్చకు దారి తీస్తున్నాయి.నిజానికి బాలినేని వైసీపీని వీడుతారని చాలా రోజులు ప్రచారం జరిగింది. ఆయన పవన్ కల్యాణ్‌తో టచ్‌లోకి వెళ్లారని వార్తలు వచ్చాయి. జనసేనలో ఆయన చేరిక కొన్నిరోజులు వాయిదా కూడా పడింది. అయినా బాలినేని




బుజ్జగించలేకపోయారు. జగన్ బాలినేనిని పిలిచి మాట్లాడ లేదంటున్నారు. ఆ తర్వాత విజయసాయిరెడ్డి విషయంలోనూ ఇదే జరిగిందంటున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటానని ఆయన చెప్పగా..అందుకు అభ్యంతరం చెప్పలేదని మీ ఇష్టం అన్నట్లుగా రెస్పాండ్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక లేటెస్ట్‌గా మర్రి రాజశేఖర్ వైసీపీని వీడి ఎమ్మెల్సీ పదవికి రిజైన్ చేశారు. ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ఆరు నెలలుగా ప్రచారం జరుగుతోంది. పార్టీకి అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. అయినా మర్రి రాజశేఖర్‌ను సెట్ రైట్ చేయలేకపోయారు. ఆయన చివరకు టీడీపీలో చేరాలని డిసైడ్ చేసుకున్నాక..బొత్స సత్యనారాయణతో పాటు పలువురు నేతలతో నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఆయన వైసీపీలో ఉండేది లేదని తేల్చి చెప్పారు.ఈ ముగ్గురు కీలక నేతలు. బాలినేని, విజయసాయి, మర్రి రాజశేఖర్ జగన్‌కు ఆప్తులు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెంట నడిచిన ముఖ్యులు. ఈ ముగ్గురు పార్టీని వీడుతారని తెలిసినా వైసీపీ అధిష్టానం ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదన్న చర్చ జరుగుతోంది. అసంతృప్తిగా ఉన్నారని తెలిసినా పోతే పోనీలే అని లైట్ తీసుకున్నారన్న అన్న టాక్ వినిపిస్తోంది. లేకపోతే ఉన్నోళ్లే మనోళ్లు..వెళ్లాలనకునేవారిని ఆపొద్దని డిసైడ్ అయ్యారా అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.వైసీపీ అధినేత తీరుకు కూడా ఇక్కడ ఇంట్రెస్టింగ్ చర్చగా మారింది. తానే పార్టీ..పార్టీనే తాను అన్నట్లుగా జగన్ ఆలోచన అని..పోయేవాళ్లు పోతే కొత్త నాయకులను తయారు చేసుకోవడం పెద్ద కష్టమేమి కాదన్న థాట్‌లో ఫ్యాన్ పార్టీ అధినేత ఉన్నట్లు నేతలు చర్చించుకుంటున్నారు. తాను పార్టీ పెట్టినప్పుడు ఎంతమంది ఉండే..ఇప్పుడు ఎంత మంది ఉన్నారో లెక్కలు వేసుకుంటున్నారట. పార్టీ బీఫామ్ ఇస్తామంటే క్యూ కట్టే వాళ్లలో ఒక్కో నియోజకవర్గంలో పదుల మంది నేతలు ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. పైగా తనను చూసే జనం ఓట్లేస్తారని జగన్ అభిప్రాయమట. 2019 ఎన్నికలకు ముందు ఓ ఇంటర్వ్యూలో జగన్ ఇదే విషయం చెప్పారని గుర్తు చేస్తున్నారు.సిచ్యువేషన్స్, ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్.. అన్నీ చూసుకున్నాకే అసంతృప్తుల జంపింగ్స్‌ను సీరియస్‌గా తీసుకోవడం లేదన్న టాక్ నడుస్తోంది. ఉండేవాళ్లు ఉంటారు.. పోయే వాళ్లు పోతారు..బతిమాలి పార్టీలో ఉంచితే.. వాళ్ల డిమాండ్స్ నెక్ట్స్ లెవల్ ఉంటాయని భావిస్తున్నారట. అందుకే ఎవరూ పార్టీని వీడుతున్నారని తెలిసినా..వైసీపీ పెద్దలుగా పేరున్నా నేతలే వారితో మాట్లాడుతున్నారట.మళ్లీ మనమే అధికారంలోకి వస్తామ్..ఆలోచించండి అని చెప్పడం తప్ప..అసంతృప్తుల నేతలను అధినేత పిలిచి మాట్లాడిన దాఖలాలు లేవంటున్నారు. అందుకే పార్టీ మారిన నేతలు కూడా జగన్‌ను టార్గెట్ చేస్తున్నారట. ఇబ్బంది పడుతున్నామ్..తమకు న్యాయం జరగలేదని అని చెప్తే మీ ఇష్టం..మీరెక్కడున్నా బాగుండాలని కోరుకుంటానంటూ చెప్తున్నారట ఫ్యాన్ పార్టీ బాస్. కనీసం ఉండండి..భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఇస్తామన్న మాట కూడా చెప్పట్లేదట.ఒకరు పోతే పది మంది నాయకులు పుట్టుకొస్తారనే ధీమాలో ఉన్నారట. ఏదైనా పార్టీ పెట్టినప్పటి నుంచి..జగన్ వెంట నడిచిన నేతలు వైసీపీని వీడటం క్యాడర్‌కు నిరాశ కలిగిస్తోందట. కానీ అధినేతే అల్టిమేట్..ఆయనే బలం, అతడే ఓ సైన్యం..అని లైన్స్‌కు లీడర్లు, క్యాడర్ కట్టుబడి ఉంటున్నారట. అలకబూనుతున్న జగన్ ఆప్తుల లిస్టులో ఇంకెవరెవరు ఉన్నారో చూడాలి మరి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com